తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం18 సెప్టెంబర్ 2024 | పేజీలు-20

## రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌గా రాణి కుముదిని

-సర్కార్ కీలకఉత్తర్వులు!
-కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హెూదాల్లో పని చేసిన కుముదిని.
-గత రాష్ట్ర ఎన్నికలకమీషనర్
-పార్థసారధి పదవీకాలం ముగింపు



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

COMMISSION - TELANGANA VIGILANCE COMMISSION – Appointment of Vigilance Commissioner – Orders – Issued.

GENERAL ADMINISTRATION (I&E) DEPARTMENT

G.O.Rt.No.1232, Dated: 17.09.2024
Read:

G.O. Ms.No. 123, G.A(Cabinet) Dept., dated 12.03.2015.

-o0o-

ORDER:

Sri M.G.Gopal, IAS (Retd.) is hereby appointed to be the Vigilance Commissioner for the State of Telangana for a period of three (3) Years.

2. Accordingly, the following appointment is notified:-

NOTIFICATION

The Governor is pleased to appoint Sri M.G.Gopal, IAS (Retd.) to be the Vigilance Commissioner for the State of Telangana for a period of three (3) years from the date of assumption of office.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SANTHI KUMARI
CHIEF SECRETARY TO GOVERNMENT

To
Sri M.G.Gopal, IAS (Retd.).
The Secretary to Vigilance Commissioner, T.S, Hyderabad.
The Director General, Anti Corruption Bureau, T.S, Hyderabad.

వివరాలు2లో

# టీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు ఫుల్లు గిరాకీ!

-ఆ పదవితో అలా తలరాత మారిపోతోందనే టాక్!
-అప్పట్లో వారికి అలా ఛాన్స్ దక్కిన అదృష్టం?

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి :

తెలంగాణ కాంగ్రెస్‌లో ఆ పోస్ట్‌కు యమా క్రేజ్. పీసీసీ చీఫ్ పదవి కన్నా, ఇప్పుడు ఆ పోస్టుకే ఫుల్ డిమాండ్. కాంగ్రెస్ నేతలు అంతా ఆ పోస్టునే ఎందుకు కోరుకుంటారంటే!ఆ పోస్టులోనే అదృష్టముందని చెబుతున్నారు.ఆ పోస్టు దక్కించుకున్న నేత ఫ్యూచర్ ఎక్కడికో వెళ్లిపోతోందట అందుకే ఇప్పుడు ఆ పోస్టు కోసం ఢిల్లీ స్థాయిలో పైరవీలు జరుగుతున్న పరిస్థితి ఏర్పడింది.ఇంతకీ కాంగ్రెస్ లో అంత డిమాండ్ ఉన్న పోస్టు ఏంటని సందేహిస్తున్నారా? కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర విభజన తర్వాత మొట్టమొదటిసారిగా వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టును క్రియేట్ చేశారు. ఈ పోస్టును ఎవరు దక్కించుకుంటే వారిని అదృష్టం అతుక్కుపోతుందనే టాక్ ఉంది.టీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పనిచేసిన వారందరికీ ఆ తర్వాత కాలంలో మంచి మంచి అవకాశాలు వచ్చాయని చెబుతున్నారు. ఇది గుడ్డి నమ్మకం కాదని కళ్ల ముందు కనిపించే వాస్తవమని ఉదాహరణ లతో సహా వివరిస్తున్నారు.

- మిగతా2లో





# గణపతి లడ్డూ ధరలో ఆల్ టైం రికార్డ్!

-ఒక కోటి 87 లక్షల ధర పలికిన గణపతి లడ్డూ!
-బండ్లగూడ మున్సిపాల్టీ కీర్తి రిచ్మండ్ విల్లాస్ లడ్డు స్టేట్ రికార్డ్
-నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలం పాట అదరహెూ!
-వేలం పాటలో వచ్చిన డబ్బుతో ట్రస్ట్ ద్వారా పేదలకు సహాయం

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వినాయక నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలం పాట అదరహెూ అనిపించింది. గతేడాది రికార్డును బ్రేక్ చేసిన కీర్తి రిచ్మండ్ విల్లాస్ గణేషుడి లడ్డు ఏకంగా కోట్లు పలికింది. ఇక్కడ గణపతి లడ్డూ ధర కోటి 87 లక్షల రూపాయిలు పలికింది. ఈ లడ్డూని 25మంది సభ్యులు బృందంగా ఏర్పడి దక్కించుకున్నారు.తెలుగు రాష్ట్రాల్లో కనివినీ రీతిలో ఓ వైపు గణపతి విగ్రహాల నిమజ్జనం కోసం గణేష్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగుతోంది. మరోవైపు అనేక ప్రాంతాల్లో లడ్డూ వేలం పాటలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే అందరి దృష్టి బాలాపూర్ లడ్డు వేలం పాట వైపే ఉండగా తాజాగా భాగ్యనగరంలోనే రికార్డ్ స్థాయిలో వేలం పాట కొనసాగింది. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వినాయక నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలం పాట అదరహెూ అనిపించింది. గతేడాది రికార్డును బ్రేక్ చేసిన కీర్తి రిచ్మండ్ విల్లాస్ గణేషుడి లడ్డు ఏకంగా కోట్లు పలికింది. ఇక్కడ గణపతి లడ్డూ ధర 1. 87 లక్షల





రూపాయలు పలికింది.ఈ లడ్డూని 25మంది సభ్యులు బృందంగా ఏర్పడి దక్కించుకున్నారు లడ్డూ వేలం పాటలో వచ్చిన డబ్బుతో ట్రస్ట్ పేదలకు సహాయం చేయనుంది. ఈ డబ్బులతో పేద ప్రజలు, హాస్టల్స్‌లోని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించనున్నారని ట్రస్ట్ సభ్యులు చెబుతున్నారు. అయితే గత ఏడాది లడ్డూ ప్రసాదం 1 కోటి 26 లక్షల రూపాయల పలకగా ఈ సారి ఆ రికార్డును బ్రేక్ చేసింది.

# టీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు ఫుల్లు గిరాకీ!

-మొదటిపేజీ తరువాయి

అప్పట్లో అలా వారికి ఛాన్స్ దక్కిన అదృష్టం?

తెలంగాణ ఏర్పడిన సమయంలో పీసీసీ చీఫ్‌గా పొన్నాల లక్ష్మయ్యకు ఛాన్స్ దక్కింది. అప్పుడు మొట్ట మొదటి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉత్తమ్ కుమార్ రెడ్డి అవకాశం లభించింది. ఆ తర్వాత జనరల్ ఎలక్షన్స్‌లో పార్టీ బలహీన ప్రదర్శన కారణంగా అధిష్టానం పొన్నాలను తప్పించింది. అప్పటి వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తమ్‌కు పీసీసీ చీఫ్‌గా ఛాన్స్ ఇచ్చింది. అలా పీసీసీ చీఫ్ ఛాన్స్ దక్కించుకున్న ఉత్తమ్ దాదాపు ఏడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగారు.ఇక వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పీసీసీ చీఫ్‌గా పనిచేసిన ఉత్తమ్‌కు పార్టీలో పట్టు బాగా పెరిగింది. ఢిల్లీ పెద్దల వద్ద కూడా మంచి గుర్తింపే ఉంది. అలా పార్టీలో ముఖ్యమైన నేతల్లో ఒకరుగా ఉత్తమ్ మారిపోయిన ఉత్తమ్ ప్రస్తుత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇక ఉత్తమ్ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ ఛాన్స్ మల్లు భట్టి విక్రమార్కకు దక్కింది.ఆ తర్వాత భట్టి సీఎల్పీ ప్రచార కమిటీ చైర్మన్‌గా, సీఎల్పీ లీడర్‌గా ఎంపికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన భట్టి ఇప్పుడు ప్రభుత్వంలో నెంబర్2గా వ్యవహరిస్తున్నారు. భట్టి తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన వారిలో రేవంత్ రెడ్డి సీఎం అవ్వగా, పొన్నం ప్రభాకర్‌కు మంత్రి యోగం పట్టింది. ఆఖరికి మొన్నటికి మొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ విత్ ఆర్గనైజేషన్ ఇంచార్జ్‌గా ఉన్న మహేష్‌కుమార్ గౌడ్ రాత కూడా మారిపోయింది. ఇప్పుడు ఆయన పీసీసీ చీఫ్ ఛాన్స్ కొట్టేశారు.

ఆ పదవితో అలా తలరాత మారిపోతోందనే టాక్!

ఇలా వర్కింగ్ ప్రెసిడెంట్ ఛాన్స్ దొరికిన ప్రతి ఒక్కరి తలరాత మారిపోతోందనే టాక్‌తో ప్రస్తుతం ఈ పోస్టుకు ఒక్కసారిగా గిరాకీ పెరిగింది. ముఖ్య పదవులు ఆశిస్తున్న నేతలంతా వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు కోసం భారీ కసరత్తు చేస్తున్నారు. కొందరు నేతలైతే ఢిల్లీ లెవల్లో పైరవీ చేస్తున్నారు. తమకు అవకాశం ఉన్న నేతలందరితో దీని కోసమే పట్టుబడుతున్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నలుగురు లేదా ఐదుగురు

దీంతో వర్కింగ్ ప్రసిడెంట్లుగా నలుగురు లేదా ఐదుగురిని నియమించాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. సామాజిక సమీకరణాల ఆధారంగా వర్కింగ్ ప్రెసిడెంట్‌ను భర్తీ చేయాలని చూస్తోంది. ప్రస్తుతం పీసీసీ చీఫ్‌గా బీసీ నేతను నియమించడంతో వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఇతర సామాజికవర్గ నేతలకు అవకాశం ఇవ్వాలని ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా వర్కింగ్ ప్రసిడెంట్ల జాతకాలు తర్వాత మారిపోవడంతో చాలా మంది నేతలు ప్రస్తుతం ఢిల్లీకి క్యూ కడుతున్నారు.

# రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌గా రాణి కుముదిని.

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి :

తెలంగాణ రాష్ట్ర ఎన్నికలకమీషనర్ గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి కుముదినిని ప్రభుత్వం నియామకం చేసింది.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం పార్థసారధిని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ గానియమించగా ఆయన పదవీకాలం ఇటీవలే ముగిసింది. మరికొన్ని రోజుల్లో ఆయన పదవీకాలాన్నిపొడిగిస్తారన్న ప్రచార సాగింది. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కొత్త వారినే ఆ పదవిలో నియమించాలని భావించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి అయిన రాణి కుముదిని నియామకం జరిగింది. కుముదిని 1988 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆమె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పని చేశారు.కేంద్రసర్వీసుల అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమెను కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గా నియమించింది. అయితే 2023 ఎన్నికలకు ముందు ఆమె పదవీ విరమణ చేశారు. గత కేసీఆర్ సర్కార్ ఆమెను అదే హోదాలో కొనసాగించింది. ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఆమెకు అత్యంత కీలకమైన రాష్ట్ర ఎన్నికలకమీషనర్ బాధ్యతను అప్పగించింది. మూడేళ్ల పాటు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. తెలంగాణలో మరికొన్ని నెలల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ,మున్సిపల్ తదితర స్థానిక ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఎన్నికల నిర్వహణ కొత్త కమీషనర్ కు ఛాలెంజ్ గా మారనుంది.

# ఆలూరు లడ్డు దక్కించుకున్న ఫ్రెండ్స్ హెల్పింగ్ గ్రూప్



చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గణేష్ నిమజ్జనం లో భాగంగా లడ్డు వేలం పాటలో ఫ్రెండ్స్ హెల్పింగ్ గ్రూప్ 120000 లకు లడ్డు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల శేఖర్ మహేష్ నవీన్ చిన్న నాని పృథ్వీరాజ్ చింటూ ప్రశాంత్ రాహుల్ శేఖర్ నరసింహులు డప్పురాజు పాల్గొన్నారు.

# నీటిలో మునగని బొజ్జ గణపయ్యలు

-హిందువుల పండగలు అనేసరికి నిర్లక్ష్య ధోరణి

-కానరాని మున్సిపల్ కమిషనర్

ఉప్పల్ 17 ( ప్రజాజ్యోతి ప్రతినిధి) :

గణనాథుడు పూర్తిగా నీటిలో మునిగిపోయాడో లేదో తెలియడం లేదు గణనాథులు నవరాత్రులు పూజలందుకుని గంగమ్మ ఒడికి చేరుతున్నాయి.ఎంతో భక్తితో భారీ ఎత్తున ఊరేగింపుతో వినాయక విగ్రహాలను చెరువు వద్దకు భక్తులు తీసుకు వస్తున్న విగ్రహాలన్నీ నీటిలో మునగడం లేదని బిజెపి ఘట్కేసర్ మండల అధ్యక్షులు చలువాది ప్రవీణ్ రావు మండిపడ్డారు.హిందూ పండగలు అంటే ఎందుకింత నిర్లక్ష్యమని అసంతృప్తికి వ్యక్తం చేశారు.కనీస వసతులు కల్పించకపోవడం ప్రభుత్వ వైఫల్యం అని ప్రభుత్వాలు మారిన హిందూ పండగలపై వివక్ష మాత్రం మారలేదు రానున్న రోజుల్లో హిందూ పండగలపై హిందువులపై వివక్ష మార్చుకోవాలన్నారు

# ఖైరతాబాద్ గణేష్ ముందు కమల్ హాసన్ డాన్స్

-1983లో సాగరసంగమం సినిమా కోసం కమల్ డాన్స్?

-సినిమా కోసం ముందుగానే ఖైరతాబాద్ వినాయక విగ్రహంరెడీ!

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి :



హైదరాబాద్ ఖైరతాబాద్ గణేష్ ఎంత ఫేమసో అందరికి తెలుసు. ఏడాదికి ఒక అడుగు ఎత్తు పెంచుతూ వినాయకుడి విగ్రహాన్ని తయారు చేస్తూ ఉంటారు. ఇక ఈ ఏడాది ఖైరతాబాద్ గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి 70 ఏళ్ళు కావడంతో 70 అడుగుల గణేష్ విగ్రహాన్ని నిర్మించారు.తెలంగాణలోని అతిపెద్ద గణేష్ విగ్రహం ఏది? అని చిన్న పిల్లాడిని అడిగిన చెప్పేస్తాడు. అది ఖైరతాబాద్ గణేష్ అని చెప్తాడు. హైదరాబాద్ ఖైరతాబాద్ గణేష్ ఎంత ఫేమసో అందరికి తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదేమో?నేడు నిమజ్జన మహోత్సవం సందర్భంగా ఖైరతాబాద్ భారీ గణనాధుడు గంగమ్మ ఒడికి చేరిపోయారు. కొద్దిసేపటి క్రితమే ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం పూర్తయ్యింది. భారీ వినాయకుడి నిమజ్జనానికి తిలకించేందుకు లక్షలాదిగా భక్తులు తరలి వచ్చారు. పదకొండు రోజులు పూజలందుకున్న వినాయకుడు నేడు గంగమ్మ ఒడికి చేరారు. ఇదిలా ఉంటే కమల్ హాసన్ ఖైరతాబాద్ గణేష్ ముందు డాన్స్ చేసిన విషయం మీకు తెలుసా?

ఖైరతాబాద్ గణేష్ ముందు కమల్ హాసన్ అద్భుతమైన డాన్స్!

అవును ఖైరతాబాద్ గణేష్ ముందు కమల్ హాసన్ అద్భుతమైన డాన్స్ చేశారు. ఓ సినిమా కోసం కమల్ ఖైరతాబాద్ వినాయకుడి విగ్రహం ముందు డాన్స్ చేశారు.ఆ సినిమానే సాగరసంగమం. కళాతపస్వి కె విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. ఈ సినిమాలో కమల్ ఓ క్లాసిక్ డాన్సర్ గా నటించారు. ఒక సన్నివేశంలో కమల్ హాసన్ వినాయకుడి విగ్రహం ముందు డాన్స్ చేస్తూ కనిపిస్తారు. ఆ వినాయకుడు మన ఖైరతాబాద్ గణేషుడే!సాగర సంగమం సినిమా ఆ ఏడాది వినాయకచవితికంటేముందే రిలీజ్!1983లో ఖైరతాబాద్ విగ్రహం ముందు సాగరసంగమం సినిమా కోసం కమల్ డాన్స్ చేశారు. అయితే సాగర సంగమం సినిమా ఆ ఏడాది వినాయక చవితి కంటే ముందే రిలీజ్ అయ్యింది. ఆ ఏడాది సెప్టెంబర్ లో వినాయక చవితి ఉండటంతో సినిమా కోసం ముందుగానే ఖైరతాబాద్ వినాయక విగ్రహం రెడీ చేశారని కొందరు అంటున్నారు. ఇప్పుడు ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అప్పట్లో ఒక్క అడుగుతో మొదలైన ఖైరతాబాద్ గణేషుడు ఈ ఏడాది ఏకంగా 70 అడుగుల ఎత్తులో దర్శనమిచ్చాడు.

# సమిష్టి కృషితో సైబరాబాద్ లో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం: సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్17)ప్రజాజ్యోతి):

గణేష్ నవరాత్రుల చివరిరోజు నిమజ్జనం సందర్భంగా, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మోహంతి, ఐపీఎస్, శంషాబాద్ జోన్ మాదాపూర్ జోన్‌లోని గణేష్ నిమజ్జనాలకు సంబంధించిన చెరువులను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు.సీపీ ముందుగా ముందుగా శంషాబాద్ జోన్ లోని శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాముని చెరువు,తొండుపల్లి చెరువు వద్దను సందర్శించి, డీసీపీ బి. రాజేష్,ఇతర అధికారులతో నిమజ్జన సరళిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.అనంతరం సీపీ మాదాపూర్ జోన్‌లోని రాయసముద్రం చెరువు (ఆర్‌సీ పురం పోలీస్ స్టేషన్ పరిధి) గంగారం చెరువు (చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధి)ను సందర్శించారు. అక్కడే ఉన్న డీసీపీ డాక్టర్ వినీత్ జీ,ఐపీఎస్,డబ్ల్యూ అండ్ సీ ఎస్ డబ్ల్యూ డీసీపీ సృజనా కర్నం, ఏడీసీపీ మాదాపూర్ జయరాం ఇతరులుకు పలు సూచనలు చేశారు.గణేష్ నిమజ్జనం విజయవంతంగా ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన పోలీసు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, పౌరులు,ఇతర సంబంధిత వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు.నిమజ్జన ప్రక్రియ ఎటువంటి అపశృతి లేకుండా సజావుగా కొనసాగుతోందని, ఇది సైబరాబాద్ పోలీస్ విభాగం,జీహెచ్ఎంసి, టీఎస్ఎస్‌పిడిసిఎల్, ఆర్ అండ్ బి, ట్రాన్స్‌కో, రవాణా, నీటి పారుదల, అగ్నిమాపక, ఆరోగ్య శాఖలు,ఇతర సంబంధిత విభాగాల సమిష్టి కృషి ఫలితమని ఆయన పేర్కొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ జీవన్గి పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టు నెలకు విద్యా వాలంటరీ కి 3000 రూ అందిస్తున్న





**-ఏఎంసీ చైర్మన్ జి, మాధవరెడ్డి**

**బషీరాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం జీవన్గి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం రోజు బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ జి మాధవరెడ్డి బి ఎమ్ ఆర్ ఆధ్వర్యంలో టై బెల్టు, నెలకు ఒక విద్యా వాలంటరీ కి మూడు వేల రూపాయలు అందించడం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంలో ఏఎంసీ చైర్మన్ జి మాధవరెడ్డి, మాట్లాడుతూ ఆగస్టు 15న విద్యార్థులకు టై బెల్టు ఇస్తామని చెప్పాము కాబట్టి ఈరోజు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాలు కాబట్టి ప్రైవేటు పాఠశాలల దీటుగా ఉండేటట్లు విద్యార్థులకు టై బెల్ట్ లు అందించడం జరిగింది. అదేవిధంగా బయో సైన్స్ విద్యా వాలంటరీ కి కూడా నెలకు 3000 రూ,చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కమిటీ నెల జీతం వచ్చే రూపాయలు నా వంతు పాఠశాలకే ఖర్చు పెడతానని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఏఎంసీ చైర్మన్ చందర్ నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు టై బెల్టు మరియు విద్యా వాలంటీర్లకు ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి తన సొంత ఖర్చులతో పేద విద్యార్థులకు అందిస్తున్నారు అంటే వారికి మనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాలి అన్నారు. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు చదువుకోడానికి బుక్స్, మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫామ్, కంప్యూటర్ చదువులు, ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలలో నేర్పుతున్నారు కాబట్టి, ఇవన్నీ ప్రైవేట్ పాఠశాల ఉండవు మంచిగా చదువుకొని మంచి ఫలితాలు తీసుకొని రావాలని అన్నారు, విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ప్రయోజకులై తల్లిదండ్రుల గురువుల గ్రామం పేరు నిలబెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ప్రైమరీ హెచ్ఎం,ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి సంగారెడ్డి,బసప్పరామ్ రెడ్డి, అనంతరెడ్డి, దేవి సింగ్, పిటి జనార్ధన్, టీచర్స్ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవ నిర్వహణకు భయమెందుకు

**యాలాల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**

విమోచన దినోత్సవం కు భయమెందుకు అని మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. మంగళవారం యాలాల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సెప్టెంబర్ 17న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం అంటూ పేరు మార్చి తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అపహాస్యం చేసిందన్నారు. ఎవరికి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జరపడం లేదో తెలుపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. విమోచన దినోత్సవానికి పేరు మార్చి తెలంగాణ చరితనే కనుమరుగు చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం తెలంగాణ ప్రజలకు పండుగ రోజన్నారు. నిరంకుశ నిజాం పాలనపై పోరాడిన సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఎందుకు అధికారికంగా జరపడం లేదని ఆనాటి బారాస ప్రభుత్వాన్ని ప్రశ్నించిన



కాంగ్రెస్ నేడు ఎందుకు జరపడం లేదో బహిరంగంగా చెప్పాలన్నారు. తెలంగాణలో భాగ్యపు అధికారంలోకి వస్తే హైదరాబాద్ నడి ఒడ్డులో పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి మాజీ సర్పంచ్ రవీందర్ అశోక్ కుమార్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# ఏఎన్ఎంల రివ్యూ మీటింగ్

**(ప్రజా జ్యోతి )వంగూరు సెప్టెంబర్ 17**

ఈరోజు మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వంగూరులో జిల్లా ఎం హెచ్ ఎన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్ మరియు కల్వకుర్తి డిప్యూటీ డి ఎం హెచ్ ఒ డాక్టర్ భీమా నాయక్ హెల్త్ సూపర్ వైజర్లకు, ఏ ఎన్ ఎం లు మరియు సిబ్బంది అందరికీ రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను మొదటి మూడు నెలలలోపు నమోదు చేయాలని, వారికి రక్తహీనత రాకుండా తీసుకోవలసిన పౌష్టికాహారము మరియు మాత్రల గురించి తెలియజేయాలని మరియు ప్రతీ నెలా పరీక్షలు నిర్వహించాలని సూచించారుఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రుతి సి హెచ్ ఒ లు సుధాకర్, శ్రీనివాస్, డి పి ఎం ఒ ఆజాద్, హెల్త్ సూపర్ వైజర్లు వెంకట రాములు, పద్మ, రోజమ్మ, హెల్త్ అసిస్టెంట్ మేషక్, ఏ ఎన్ ఎం లు మరియు సిబ్బంది అందరూ పాల్గొన్నారు

# శ్రీరామ్ యువసేన వినాయకుని ప్రత్యేక పూజలు



**నారాయణఖేడ్:**

మండల పరిధిలోని సత్యగామ గ్రామంలో శ్రీరామ్ యువసేన ఆధ్వర్యంలో 24 సంవత్సరాల నుండి కొలువు దీరుతున్న వినాయకునికి మంగళవారం పద్మశాలి యువజన సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణపతి పూజ, హెూమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమం అనంతరం శ్రీరామ్ సేన యువజన సభ్యులు గ్రామస్తులను, పెద్దలను ఘనంగా సన్మానించారు. కాగా ఈరోజు గణనాథుడు నిమజ్జనానికి సిద్ధమవుతుండగా యువకులు వివిధ కార్యక్రమాలతో బిజీబిజీగా ఉన్నారు. గ్రామానికి చెందిన శ్రీరామ్ యువసేన వ్యవస్థాపకులు బాయిని శ్రీనివాస్ విగ్రహ దాత అయినందున సంఘ సభ్యులు ప్రత్యేకంగా ఆయనను సన్మానించారు.

# వేలం పాటలో వినాయకుని లడ్డును దక్కించుకున్న బి ఎస్ వీర్ శెట్టి.



**నారాయణఖేడ్:**

వినాయక నవరాత్రోత్సవాలసందర్భంగా గణనాథుడి చేతిలో ఉంచిన మొదటి లడ్డును నారాయణఖేడ్ పట్టణాం మంగళ్పేటకు చెందిన బిఎస్ టెక్స్ టైల్స్ వ్యాపారి వీర్ శెట్టి రూ. 1,55,555 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు. వారికి ఈ సందర్భంగా శివాజీ దల్ నిర్వాహకులు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం వినాయకుని పట్టణంలోని శోభయాత్ర కొనసాగిస్తూ యువకులు బ్యాండ్ మేళం దగ్గర డ్యాన్సులు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, శెట్టి శంకర్, అంతారం సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్ని లక్షాధికారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ దేహం

-ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్,సెప్టెంబర్17 (ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను లక్ష్యాధికారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ దేహం అని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించినటువంటి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెరటి కోళ్లను ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు పంపిణీ చేశారు, అలాగే కుట్టు మిషన్ కుట్టే వాళ్లకు చెక్కులను పంపిణి చేశారు, అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ మహిళలను సాధికారతో పాటు, వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో మహిళలకు ఇంటికి ఉచిత విద్యుత్తు, మరియు 500 కే సిలిండర్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కింది అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి రైతుకు రుణమాఫీ చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు, రుణమాఫీ కానీ రైతులెవ్వరు కూడా అధైర్య పడద్దని తెలిపారు, ఆరు గ్యారెంటీలో భాగంగా ప్రతి రేషన్ కార్డు ఉన్న మహిళలకు నెల చెప్పున 2500 ఇచ్చే కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగన్న , రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, దత్తు గౌడ్, మరియు మహిళ సంఘ సమైక్య ఉద్యోగస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రెప రెప లాడిన జాతీయ జెండా

కొల్చారం (ప్రజాజ్యోతి )



తెలంగాణ ప్రాంతానికి నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవంను నిర్వహించాలని ఆదేశాలను జారీ చేసింది. ఈ సందర్భంగా కొల్చారం మండలం వ్యాప్తంగా మంగళవారం నాడు ప్రభుత్వకార్యాలయలలో, జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఇందులో భాగంగా కొల్చారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం వద్ద, చైర్మన్ నాగూర్ మనోహర్, కిష్టాపూర్ పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ నాగులగారి మల్లేశ్ గౌడ్, పంచాయతి కార్యాలయం వద్ద కార్యదర్శి అంజయ్య జెండాను ఎగరవేశారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవంను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడం వలన ప్రభుత్వం ప్రకటించిన పలు పథకాలను అర్హులైన వారికి లబ్ధి చేకూర్చడంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండలంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం







బషీరాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలంలో మండల కేంద్రంలో మంగళవారం రోజు ఘనంగా తెలంగాణ ప్రజా పాలనదినోత్సవం నిర్వహించారు, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా, బషీరాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో ముందు వై వెంకటేష్, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ గఫర్ మార్కెట్ కమిటీ భవనంముందు చైర్మన్ మాధవరెడ్డి, సమైక్య భవనం నందు, వివిధ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్, సూపర్డెంట్ విజయ్ కుమారి, సీనియర్ అసిస్టెంట్ షేరా?న్, ఆర్ ఐ నాగార్జున రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, కంప్యూటర్ ఆపరేటర్ అరుణ్ కుమార్, ఏంసి డైరెక్టర్ మహేందర్ రెడ్డి, సత్యం, దేవి సింగ్,ఎమ్మార్వో సిబ్బంది అంజిలప్ప గోవింద్ బిచ్చప్ప వినోద్ రాజు, ఎంపీడీవో సిబ్బంది, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం





-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్:

పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం బిజినపల్లి మండల పరిధిలోని పాలెంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే గా గెలుపొందానని తాను రాజకీయాలకు,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేసే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఇప్పటికే ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని,ప్రజాపాలన కోసం గ్యారంటీలను ప్రకటించడం జరిగిందని ఇప్పటికే అనేక గ్యారంటీలను అమలు చేయడం జరిగిందని మిగిలిన గ్యారెంటీలను,హామీలను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు.గతంలో సంక్షేమ పథకాలు అందాలంటే రాజకీయం చేసే వారని తన తండ్రి బాటలోనే తాను ఇలాంటి రాజకీయాలకు అతీతంగా లేకుండా సంక్షేమపథకాలు ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొడిపల్లి మండలం ఫోటో వీడియో గ్రాఫర్ అధ్యక్షులుగా కే నరేష్ గౌడ్

కొడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17

కొడిపల్లి మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులుగా కొడిపల్లి గ్రామానికి చెందిన కే నరేష్ గౌడ్ ఎన్నికయ్యారు జిల్లా అధ్యక్షుడు నర్సింలు గారి సమక్షంలో లో కొడిపల్లి మండల అధ్యక్షునికి ఎలక్షన్ వెంకట్రావుపేట బస్టాండ్ నిర్వహించడం జరిగింది ఇందులో ముగ్గురు సభ్యులు పోటీ పడగా అధిక మెజార్టీతో కొడిపల్లి కి చెందిన కే నరేష్ గౌడ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో కుద్దుద్ది న్ నయీమ్ ఆలీమ్ శేఖర్ ఆదిత్య నజీర్ మోహన్ నాయక్ షాపొద్దీన్ చారి తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు




జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ.





అచ్చంపేట సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి )

అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. తెలంగాణ సాయుధ రహితంగా పోరాటస్ఫూర్తితోనే ప్రజా పాలన దినోత్సవం గా ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ జరుపుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో ప్రజా పాలన మొదలై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అన్నిటిని కూడా ఈ యొక్క ప్రజాపాలనకు నిదర్శనం అని అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయము మరియు ఆర్డిఓ, ఎమ్మార్వో కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమాలలో మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్లు,అధికారులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కో- ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి సిహెచ్ లో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తూ





- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్



కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17

మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కౌడిపల్లి మండలం సిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిహెచ్సిలో సంబంధిత అధికారులు సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించగా శ్రీ కె రమేష్, రాధాకృష్ణ, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్, అబ్దుల్ షకీల్ (%పీఎంజూ%) హాజర పట్టికలో సంతకం చేసి విధులకు హాజరు కావడం లేదని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న వారిని రమేష్ రాధాకృష్ణ, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ అబ్దుల్ షకీల్ (మల్టీపర్పస్ హెల్త్ ఎడారికేషన్ ఆఫీసర్ (%పీఎంజూ%) వీరి ముగ్గురికి సస్పెండ్ చేశామన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారికి తాకీదు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలన లక్ష్యంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని, ఆకస్మిక పర్యటనలు చేయడం జరుగుతుందని విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పాంపల్లి లో 81 వేలు పలికిన వినాయకుని లడ్డు



కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17

మండల పరిధిలోని పాంపల్లి గ్రామంలో నవరాత్రి పూజలు అందుకున్న విఘ్న వినాయకుని నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. నిమజ్జంలో భాగంగా సోమవారం రాత్రి గణేష్ మండపం వద్ద గ్రామానికి చెందిన గాదే జయమ్మ రాములు అన్నదాన వితరణ చేశారు అనంతరం లడ్డు వేలం పాట వేయగా 81 వేల రూపాయలకు గాదే జయమ్మ రాములు వేలంపాటలో లడ్డుని కైవసం చేసుకున్నారు అనంతరం గ్రామ యువతులు యువకులు మండపం వద్ద ఉట్టి కొట్టి గోపికలతో కోలాటం ఆడారు మహిళలు బతుకమ్మ పాటలు పెద్దలు మండపం వద్ద భజన కార్యక్రమాలు నిర్వహించి ఉదయం తిరక్క పువ్వులతో ట్రాక్టర్ అందంగా ముస్తాబు చేసి వినాయకుని ప్రతిమను ఉంచి బ్యాండు మేళాలతో మహిళల బతుకమ్మ ఆటలు యువతుల కోలాటం యువకులు నృత్యాలు చేస్తూ గ్రామపుర వీధుల గుండా శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం ధర్మసాగర్ కౌడిపల్లి మీదుగా ఏడుపాయల మంజీరా నది లో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినం

అల్లాదుర్గం సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)



అల్లాదుర్గం తెలంగాణ విమోచన దినాన్ని బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, కాల రాములు,మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి లు వారు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న తెలంగాణను దొరల పాలన నుండి విముక్తి చేసి స్వేచ్ఛ స్వాతంత్రం, అందించిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ దక్కుతుందన్నారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణను భారతదేశంలో విలీనం చేసి తెలంగాణ ప్రజల కు స్వేచ్ఛ అందించాలని, ఆపరేషన్ షో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని స్వాధీనపరచుకొని భారతదేశంలో కలిపిన ఈరోజును ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని సెప్టెంబర్ 17 అధికారిక పండుగ జరుపుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్, మారుతి, నందన్ గౌడ్, బేతయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

అల్లాదుర్గం సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)




అల్లాదుర్గం ప్రజా పనుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపీడీవో చంద్రశేఖర్ ఆవిష్కరించారు. సందర్భంగా మండల ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్డెంట్ శంకర్, ఏపీవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి



అల్లాదుర్గం సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం భగవాన్ విశ్వకర్మ జయంతిని మంగళవారం మండల విశ్వకర్మ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని వీరభద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు , నైవేద్యం సమర్పించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా దేవ శిల్పి విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విశ్వకర్మ సోదరులు పాల్గొన్నారు.

## గ్రీన్ హైడ్రోజన్ ఎజెండాను ప్రవేశపెట్టిన పరిశ్రామిక దిగ్గజాలు




హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :

భారత ప్రభుత్వ నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అండ్ ఎక్స్ పో(రీ-ఇన్వెస్ట్24) నాలుగో ఎడిషన్‌ను-24 సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు గుజరాత్ రాష్ట్రం గాంధీ నగర్‌లోని మహాత్మా మందిర్‌లో విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ ఎజెండాను పరిశ్రామిక దిగ్గజాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 'గుజరాత్ లో గ్రీన్ జాబ్స్ ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని వేగవంతం చేయడం' అనే అంశంపై సెప్టెంబర్ 16న జరిగిన సీఈఓ రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ ప్రతిష్ఠాత్మక శిఖరాగ్ర సదస్సులో ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు. దేశపు జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ కు దోహదపడే ప్రయత్నాలలో భాగంగా గుజరాత్ ప్రభుత్వం ఈ కీలక సమావేశాన్ని నిర్వహించిందని తెలిపారు.

# ఆ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులు





-సమయానికి పాఠశాలకు చేరుకోని ఉపాధ్యాయులు
-ఉపాధ్యాయుల బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులు
-నోటు బుక్స్ కరెక్షన్ చేయడంలోనూ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం

అందోలు, సెప్టెంబరు17 (ప్రజాజ్యోతి):

పాఠశాలలో ప్రతినిత్యం క్రమం తప్పకుండా నిర్వహించాల్సిన ప్రార్థన ఉపాధ్యాయులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులే ఉపాధ్యాయులై తమ గురువుల బాధ్యతలను నిర్వహించిన సంఘటన మంగళవారం ఓ ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠాలు బోధించే సిబ్బంది 5గురు ఉన్నా పాఠశాల ప్రారంభ సమయానికి ఉపాధ్యాయులెవరూ రాలేరు. దాంతో పాఠశాల విద్యార్థులే ప్రార్థన పూర్తిచేసి ఎవరి తరగతిలోకి వారు వెళ్లిపోయారు. ఈ విషయాలన్నీ గ్రామస్తులు అక్కడే ఉండి గమనిస్తుండగా ఒకరూ.. ఒకరుగా.. ఉపాధ్యాయులు పాఠశాలను 9:40 వరకు చేరుకున్నారు. అనంతరం విద్యార్థులకు బోధన జరిగే తరగతి గదులను సందర్శించిన గ్రామస్తులు విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు. ఓ తరగతిలో తెలుగు బోదిస్తున్న టీచరు విద్యార్థుల నోటు పుస్తకాలను సరిగ్గా పరిశీలించడం లేదనే విషయాన్ని గమనించిన గ్రామస్తులు పిల్లలు తప్పు రాసినపుడు సరిచేయవలసిన బాధ్యత మీదే కదా? సరిచేయకుండానే మీరు సైన్ చేయడం ద్వారా విద్యార్థులు నేను రాసిందే సరైనది అనుకునే అవకాశం ఉంటుందని, ఇలా చేయడం సరైంది కాదని పిల్లలు తప్పు రాసినపుడు సరిచేయండి అని ఉపాధ్యయురాలితో విన్నవించారు. సదరు ఉపాధ్యాయురాలు ఆ సరే మీరు చెప్పారు కదా చేస్తాం అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఉపాధ్యాయురాలి స్పందించిన తీరుపట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేసారు.

**చర్యలు తీసుకోండి- గ్రామస్తులు**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత చదువులు చదివిన ఉపాధ్యాయుల ఉంటారు. పాఠాలు బాగా చెబుతారని మా పిల్లలను ప్రభుత్వ బడిలో చదివిస్తున్నాం. కానీ ఇక్కడ వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని గ్రామస్తులు వాపోయారు. ఇలా ప్రతిరోజు ఎవరో ఒకరు ఆలస్యంగానే వస్తున్నారని కానీ ఈరోజు ప్రార్థన సమయానికి ఒక్క టీచరు కూడా రాకపోవడంతో ఉపాధ్యాయులను నిలదీసినట్లు చెప్పారు. ఇలా సమయపాలన పాటించకుండా తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల నోటు పుస్తకాలు సరైన రీతిలో కరెక్షన్ చేయని ఉపాధ్యాయులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ఈరోజే ఆలస్యమైంది- ప్రధానోపాధ్యాయులు యాదయ్య**

పాఠశాలకు తాము ప్రతినిత్యం సమయానికి వస్తామని వ్యక్తిగత కారణాల వల్ల ఈరోజు నాకు కూడా ఆలస్యం అయిందని ఇది పునరావృతం కాకుండా చూస్తాం అన్నారు. మా పాఠశాల అధ్యాపక బృందానికి సమయానికి రావాలని సూచిస్తానని అన్నారు.

# భక్తితోనే ముక్తి పరమాత్మని సేవతోనే విముక్తి



-శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి

కొల్చారం (ప్రజాజ్యోతి)

ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అలవడినపుడే పరమాత్ముని చేరుకోగలరని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వివరించారు. మంగళవారం నాడు స్వామిని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నగారి ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, కుక్కునూరు మాజీ సర్పంచ్ తలారి మల్లేశం. సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డిలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదాలు తో పాటు ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామశాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, తుక్కాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రాములు, మాజీ సర్పంచ్ శ్రీశైలం, అంసాన్ పల్లి మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్. కొడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్. రాజు. ఎన్ఎస్ యుఐ నాయకులు ఆలి నవీన్ వార్డ్ మెంబర్ యాదగిరి శ్రీనివాస్ అల్లి చందు. కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామివారి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

-వెట్టి చాకిరి నుంచి ప్రజల విముక్తి చేసింది ఎర్రజెండా

-సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్



చారిత్రాత్మకమైన వీర తెలంగాణ సాయుధ రైతాంగం పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పెట్టాలని, వెట్టి చాకిరి నుండి ప్రజలను విముక్తి చేసింది తెలంగాణ సాయుధ పోరాటమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు. మంగళవారం కంగ్టి లో జరిగిన సిపిఎం కార్యకర్తల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ హాజరై మాట్లాడుతూ 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది అమరవీరులు నేలకొరిగారని అన్నారు. ఆ అమరవీరుల వారసత్వాన్ని ముందుకు తీసుక పోవడం కోసం సీపీఎం కృషి చేస్తుందని చెప్పారు. ఆ పోరాటానికి కమ్యూనిస్టు యోధులు నాయకత్వం వహించి తుపాకీ ఎక్కు పెట్టి పోరాడినరు.ఆ పోరాటం అంతా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా మట్టి మనుషులు చేసిన పోరాటమని గుర్తు చేశారు.సాయుధ పోరాటమంతా భూమి,భుక్తి, విముక్తి కోసమే చేశారని పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో ఎర్రజెండా ముద్దుబిడ్డలు కమ్యూనిస్టు కార్యకర్తలు సుమారు 4000 మంది అమరులయ్యారని 10లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని మూడువేల గ్రామాల్లో ప్రజారాజ్యాలు ఏర్పడ్డాయని చెప్పారు. విధి లేని పరిస్థితుల్లో నైజాం నవాబు నెహ్రూ యూనియన్ సైన్యాలకు కబురు పంపి లొంగి పోయారని అన్నారు. అలాంటి వెట్టికి వ్యతిరేకంగా అనేకమంది పోరాటాలు చేయడంతో విముక్తి జరిగిందని గుర్తు చేశారు.అనంతరం యూనియన్ సైన్యాలు అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నాటి తెలంగాణ ప్రాంతాన్ని నైజాం భారతదేశంలో విలీనం చేసిన తర్వాత సాయుధ పోరాటం ద్వారా పంపిణీ చేసిన భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత కమ్యూనిస్టులదే అని అన్నారు. నాటి పోరాటస్ఫూర్తిని నింపేందుకే కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారనిగుర్తు చేశారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తూ జరిగే ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ ఇంచార్జీ నల్లవల్లి రాజేష్, కంగ్టి మండల సిపిఎం ప్రజా సంఘాల నాయకులు సంగ్రామ్, సతీష్, పవన్, సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర సెమినార్ ను విజయవంతం చేయండి

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి



చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి): ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం అనెక్స్ గ్లాస్ కంపెనీ దగ్గర కార్మికులతో కలిసి గోడ పత్రికను ఏఐటీయుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 24 వ తేదీ శంషాబాద్ పట్టణ కేంద్రంలో ఏఐటీయుసి రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ గ్రాటివిటీ సమాన పనికి సమాన వేతనం మొదలగు చట్టాలపైన కార్మికుల జీవన స్థితిగతులపై భవిష్యత్తు కార్మిక పోరాటలపైన కార్యచరణ ఉంటుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దప్పు శివయ్య, కౌన్సిల్ సభ్యుడు రామచందర్, కార్మికులు ఇంద్రారెడ్డి, జైపాల్, నర్సింలు, ప్రశాంత్, మహేందర్ గౌడ్ రెడ్డి, మాధవరెడ్డి, రాజు, సురేష్ ఐలయ్య, శ్రీకాంత్, కైసర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే తెలంగాణ





-తెలంగాణ అంటేనే మిశ్రమ సంస్కృతి

-తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం( మెదక్ )లో

-వ్యవసాయ0 రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

మెదక్ ప్రజాజ్యోతి : త్యాగాల ఫలితమే తెలంగాణ అని, తెలంగాణ అంటేనే మిశ్రమ సంస్కృతి ఉన్నదని ప్రజా పరిపాలన వైపు అడుగులు వేస్తూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులకు రాష్ట్ర తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి జోహార్లు తెలిపారు.జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి అయన ప్రసంగించారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ , అడిషనల్ ఎస్పీ మహేందర్ మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ,లతో కలిసి ముఖ్య అతిథిగా వ్యవసాయ మరియు రైతు సంక్షేమ చైర్మన్ కోదండ రెడ్డి పాల్గొని, ముందుగా అమరవీరుల స్థూపం వద్ద అంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన చైర్మన్ కోదండ రెడ్డి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్వేచ్ఛ స్వతంత్రం ప్రజాస్వామ్యం మన సొంతం కావడానికి తెలంగాణ గడ్డమీద ఎంతోమంది త్యాగాలు చేశారు ఆ త్యాగాలు ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందని కోదండరెడ్డి వివరించారు. నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిస్తున్నామని వివరించారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తూ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అంకితభావంతో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాలన యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై పాటల రూపంలో సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను అలరించాయి. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు/సెప్టెంబర్17(ప్రజాజ్యోతి) ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నారని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు వాటి అమలుకు ప్రణాళిక అబద్ధం గా కృషి చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో ఆర్థిక అభ్యున్నతి చేస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే నెలలో నూతన రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. చెరువులు కుంటలు ప్రభుత్వ భూముల సంరక్షణ కోసమే ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దేవజ,తహశీల్దార్ రంగారావు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**నందిగామ, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**
నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయతీ కార్యాలయంపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగొండ రమేష్, నావపేట్ రవీందర్ గౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, రామకృష్ణ, కార్యదర్శి వెంకటేష్, కారోబార్ సురేష్, అంగన్వాడీ టీచర్ లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు



**నందిగామ, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**
కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ ని శాలువపూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బంటారం సుదర్శన్ గౌడ్, జంగిలి కుమార్, కృష్ణయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

-ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**నందిగామ, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**
నందిగామ మండల కేంద్రంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ గణనాథునికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దినేష్, సాగర్, శివచారి, గుట్ట రాజు, కొమ్ము వెంకటయ్య, తప్పుడు కృష్ణయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం శాశ్వతం కాదు



**-నిజం మాట్లాడే ధైర్యం రేవంత్ కు లేదు**

**-మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం**

**మెదక్ (ప్రజాజ్యోతి )**
రాష్ట్రం అప్పుల పాలైందన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యల పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం నాడు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తో కలిసి మీడియా తో మాట్లాడారు.అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, 16వ ఆర్థిక సంఘం ముందు మళ్లీ అవే అబద్దాలను వల్లెవేయడం సిగ్గు చేట న్నారు . రాష్ట్ర ప్రతిష్టను, పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గం. రాష్ట్రం దివాళా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి పదే పదే మాట్లాడటం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమే. ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నా అని హరీష్ రావు ఫైర్ అయ్యారు. రూ. 6.85 లక్షల కోట్ల అప్పుందనే తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్నిసార్లు, ఇంకెన్ని రోజులు చేస్తారు రేవంత్ రెడ్డి?పబ్లిక్ మీటింగుల్లో, ప్రచార సభల్లో, 16వ ఆర్థిక సంఘం ముందు, చివరికి ప్రజాపాలన దినోత్సవం వేదికగా కూడా అదే తొండి వాదన వినిపించడం వల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనం ఏముందని ప్రశ్నించారు.గత అసెంబ్లీ సమావేశాల్లోనే రాష్ట్ర అప్పుల విషయంలో మీరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడుతూ వాస్తవాలు వెల్లడించాను. తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమాల కొరకు నెట్ గా చేసిన అప్పు 4,26,499 కోట్లు మాత్రమే అని అసెంబ్లీ వేదికగా ఆన్ రికార్డ్ వివరించాను.తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి, ఎన్ని ఆస్తులు సృష్టించామో, ఎంత సంపద సృష్టించామో లెక్కలతో సహా చెప్పాను. అయినా.. రూ.6.85 లక్షల కోట్ల అప్పు అంటూ, దివాళా తీసింది అంటూ రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంత వరకు సమంజసం. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీసిందని ప్రచారం చేయడం ముఖ్యమంత్రిగా మీకు తగునా? ఇది పాపం కాదా? కేవలం అప్పుల గురించి మాట్లాడుతారు కానీ 9 ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పరు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్న విషయాన్ని ఎందుకు చెప్పరు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న విషయాన్ని ఎందుకు చెప్పరు. అప్పులను మూలధనంగా మార్చి తెలంగాణకు తరగాని ఆస్తిని సృష్టించామన్న విషయాన్ని ఎందుకు చెప్పరు.? రాష్ట్రం దివాళా తీసిందన్న మీ మాటలు విని పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా వస్తారా? రాజకీయ కక్షల కోసం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తారా? భావి తరాలకు శిక్ష వేస్తారా? విదేశాలకు వెళ్లి ఇక్కడి డొల్ల కంపెనీల్లో బోగస్ పెట్టుబడులు పెట్టినంత సులువు కాదు రాష్ట్ర ప్రతిష్టను కాపాడటం అంటే. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మీ బాధ్యత లేని వ్యాఖ్యల వల్ల ఇప్పటికే పలు కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయి. మీ అనాలోచిత చర్యల వల్ల రియల్ ఎస్టేట్ కుదేలైంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండే తెలంగాణ, మీ పాలనలో టాప్ పది స్థానంలో కూడా స్థానం దక్కించుకోలేక పోయింది. దీనికి మీ దివాళాకోరు వ్యాఖ్యలు, చేతగాని తనం కారణం కాదా? రాజకీయ కక్ష సాధింపు కోసం రాష్ట్ర ప్రయోజనాలను సైతం పణంగా పెట్టే గొప్ప ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడమంటే చిల్లర మల్లర వ్యాఖ్యలు చేయడం కాదు. ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం కాదు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి మీరు. రాష్ట్ర ప్రతిష్టను, గౌరవాన్ని మరింత పెంచే విధంగా వ్యవహరించండి. ఇది మీకే కాదు, రాష్ట్ర భవిష్యత్తుకు కూడా మంచిది. రాష్ట్ర అప్పులపై మీకు అవగాహన కల్పించేందుకు మరోసారి వాస్తవాలను మీకు పంపిస్తున్నాను. చదువుకొని, అధికారులతో సమీక్షించుకోవాలని కోరుతున్నాను. దయచేసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చిత్రీకరించవద్దని, ప్రతిష్ఠ దిగజార్చవద్దని తెలంగాణ ప్రజల పక్షాన కోరుతున్నాను. తెలంగాణ అప్పులు-వాస్తవాలు... డిసెంబర్ 23నాడు మీరు విడుదల చేసిన శ్వేత పత్రంలో నాలుగు రకాల అప్పులు చూపించారు. రెండు రకాల అప్పులు ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదని, శ్వేత పత్రలో క్లియర్ గా మెన్షన్ చేశారు.

-మీరు ఇచ్చిన శ్వేతపత్రంలోనే గవర్నమెంట్ హామి లేనివి, గవర్నమెంట్ కట్టనివి 59,414 కోట్లు అని చెప్పారు. గవర్నమెంట్ హామి ఉండి, గవర్నమెంట్ కట్టవలసిన అవసరం లేనివి 95,462కోట్లు అని చెప్పారు.

-అంటే గవర్నమెంట్ కట్టవల్సిన అవసరం లేని అప్పులు 1,54,876కోట్లు.

-మీరు చెప్పిన 6,71,757 కోట్ల అప్పుల నుండి గవర్నమెంట్ కట్టవల్సిన అవసరం లేని 1,54,876 కోట్లను తీసేస్తే మిగిలిన అప్పు 5,16,881 కోట్లు.

-మీరు ఇచ్చిన శ్వేతపత్రలో రాష్ట్రం ఏర్పడే నాటికి 72,658 కోట్ల అప్పు తెలంగాణకు గత ప్రభుత్వాల నుంచి సంక్రమించింది అని చెప్పారు.

-5,16,881 కోట్ల ప్రభుత్వం కట్టవల్సిన అప్పు నుంచి వారసత్వంగా వచ్చిన 72,658 కోట్ల అప్పును తీసివేస్తే 4,44,223 కోట్ల అప్పు ఉంటుంది.

-తెలంగాణ ఏర్పడక ముందు ఎస్పీవీ (స్పెషల్ పర్పస్ వెహికిల్స్)ల ద్వారా గత ప్రభుత్వాలు చేసిన అప్పు 11,609కోట్లు.

-ఈ మొత్తాన్ని కూడా 4,44,223 కోట్ల నుంచి తీసివేస్తే, 4,32,614 కోట్లు మిగులుతుంది.

-మీరు శ్వేతపత్రంలో ఎఫ్ఆర్బిఎం అప్పులు మార్చి 31, 2024 వరకు ఉన్న బడ్జెట్ ఎస్టిమేట్స్ ను తీసుకున్నారు.

-శ్వేతపత్రం డిసెంబర్ లోనే విడుదల చేశారనేది మనందరికి తెలిసిందే. ఈ శ్వేతపత్రంలో తెలివిగా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న 6,115 కోట్ల అప్పును బిఆర్ఎస్ ఖాతాలో జమ చేశారు.

-కాంగ్రెస్ తీసుకున్న 6,115 కోట్లను, 4,32,614 నుంచి తీసివేస్తే 4,26,499 కోట్ల అప్పు మిగులుతుంది.

-అంటే తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు 4,26,499 కోట్లు మాత్రమే. కానీ పదే పదే 6,71,757 కోట్లు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

-ఈ 4.26 లక్షల కోట్లలో ఉదయం స్కీం 9వేల కోట్లు, 2019-20 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లను కేంద్ర ప్రభుత్వం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పు రూపంగా 2,459కోట్ల అప్పు తీసుకోవాల్సి వచ్చింది.

-దీంతో పాటు కోవిడ్ సందర్భంలో గ్రాంట్ల రూపంలో రాష్ట్రాలను ఆదుకోకుండా, అప్పులు తీసుకునే స్థితికి కేంద్రం నెట్టింది. అందువల్ల 17,558 కోట్ల అప్పు చేయవల్సిన అనివార్య పరిస్థితి తెలంగాణకు వచ్చింది.

-అదే విధంగా కోవిడ్ కారణంగా 2021-22 సంవత్సరంలో జీఎస్డీపీలో 1శాతం అధికంగా అప్పు చేయాల్సి వచ్చింది. ఆ మొత్తం 10,784 కోట్లు.

-తెలంగాణ రాష్ట్రం అనివార్యంగా 41,159 కోట్ల అప్పు తీసుకోవల్సిన పరిస్థితికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు, కోవిడ్ వలన నెట్టబడింది. ఇది ఏ ప్రభుత్వమున్నా అనివార్యంగా చేయాల్సిన అప్పుఅని హరీష్ రావు అన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమం





## -కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్

హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి

చంపాపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 7 లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి గణేష్ మండపానికి పూజా కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మహాగణపతి ఆశీస్సులు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండేవిధంగా దీవించాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మరియు లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మరియు జంపాపేట్ డివిజన్ టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి యూత్ నాయకుడు రవి ముదిరాజ్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి రాఘవచారి గారు ఆనగొంది జంగయ్య కొత్తపేట ప్రభాకర్ ప్రసాద్ గోపాల్ ముదిరాజ్ మరియు చంపాపేట్ డివిజన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత గారు టిఆర్ఎస్ మహిళా సీనియర్ నాయకురాలు ఊరకొండ రమాదేవి గోకుల్ సరోజ యాదమ్మ అమల ముదిరాజ్ ముద్ద గోని రామ్ గౌడ్ ఊరకొండ శ్రీనివాస్ మరియు తుమ్మలూరు మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి ఎమ్మ భాష గోగు శేఖర్ రెడ్డి బత్తుల శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రావు పల్లెల నరసింహారెడ్డి విద్యాసాగర్ మహేందర్ మరియు శ్రీరామ్ సేన యూత్ కమిటీ నిర్వాహకులు మనోహర్ కార్తీక్ ముదిరాజ్ రంజిత్ గుప్తా దీపక్ ముదిరాజ్ హరీష్ శివ శేఖర్ రెడ్డి మొదలగువారు పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం

## -శుభాకాంక్షలు తెలియజేసిన మాధవరం కాంతారావు...

కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ 115 డివిజన్ ధనలక్ష్మి సెంటర్ వద్ద డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు హాజరైయ్యి జాతీయ జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో కొనసాగేదనీ, నాటి కేంద్ర హోంశాఖ మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణాకు విముక్తి కలిగిందన్నారు. విమోచన దినోత్సవాన్ని పలు రకాల పేర్లతో నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు చరిత్రను వక్రీకరిస్తూ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిని తెలంగాణ సమాజం క్షమించదని ఈ సందర్భంగా కాంతారావు వ్యాఖ్యానించారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని పార్టీ శ్రేణుల సమక్షంలో కాంతారావు భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ శ్రీకర్ రావు, ప్రితం రెడ్డి, దేశబత్తుల సుధరవి, గోపి, సూరిబాబు, శేఖర్, వెంకటరమణ, ప్రేమ్ కుమార్, శీను తదితరులు పాల్గొన్నారు.



# సెకార్బిట్‌తో సెల్‌విన్ అవగాహన ఒప్పందం

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :

బ్లాక్ చైన్ ఆధారిత టోకెనైజేషన్ ప్లాట్ ఫాంను అభివృద్ధి చేయడానికి సెల్‌విన్ ట్రేడర్స్ లిమిటెడ్, యూఏఈలోని సెకార్బిట్ ఎఫ్ జెడ్ సీఓ 2 మిలియన్ డాలర్ల ప్రాజెక్టు కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఈ ప్లాట్ ఫాం ఈక్విటీలు, బాండ్లు, వాస్తవ ప్రపంచ ఆస్తుల టోకెనైజేషన్‌కు అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక, బ్లాక్‌చెయిన్ వ్యవస్థలతో నిరంతరాయ ఇంటిగ్రేషన్, భద్రత, ఎదుగుదలపై ప్రధానంగా దృష్టి సారిస్తుందన్నారు. సెల్‌విన్ ట్రేడర్స్ లిమిటెడ్ వచ్చే 24 నెలల్లో సమగ్ర బ్లాక్ చెయిన్ ఆధారిత టోకెనైజేషన్ ప్లాట్ ఫాం అభివృద్ధిని చేపట్టనుందని, ఈ ఆర్డర్ ను సెకార్బిట్ ఎఫ్ జెడ్ సీఓ అందుకుందన్నారు. షేర్ హోల్డర్లు, రెగ్యులేటరీ ఆమోదం ఆధారంగా బోనస్ షేర్లను జారీ చేయడం, స్టాక్ విభజనను ఆమోదించడానికి కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఈనెల 25న సమావేశం కానుందన్నారు.

SELLWIN TRADERS LIMITED

# నాణ్యతలేని విద్యాప్రమాణాలు



ఉప్పల్ 17 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ రాథోడ్ అన్నారు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక విశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీలలో ఇంచార్జి విసిలతో, కాంట్రాక్ట్ అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థిలోకం కోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారి పట్టాయి. అభివృద్ధి, నాణ్యత లేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగులలో పడిపోతున్నాయి. ఫలితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్లలో కూడా మన ఉన్నత విద్యా సంస్థలు క్రమంగా వెనుకపడిపోతుండడం దురదృష్టకరం అని రవి రాజ్ రాథోడ్ అన్నారు అదేవిధంగా విద్యా ప్రమాణాలను పెంచడానికి విశ్వవిద్యాలయాలను నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# మేడ్చెల్ లో ప్రజా పాలన దినోత్సవం లో పాల్గొన్న హరివర్ధన్ రెడ్డి



ఉప్పల్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిది )

ఈ రోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం లొ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్దన్ రెడ్డి పాల్గొన్న డమైనది. ఈ కార్యక్రమానికి డా. పట్నం మహేందర్ రెడ్డి ఎం ఎల్ సి ముఖ్య అతిథి గా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించి తన సందేశము లొ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు వివరించారు. ఈ కార్యక్రమం లొ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాజి ఎం ఎల్ ఏ సుదీర్ రెడ్డి మేడ్చెల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ నక్క ప్రభాకర్ గౌడ్ రవి ముదిరాజ్ ,డిసిపి కోటిరెడ్డి , సీనియర్ అధికారులు, సీనియర్ మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నరు

# రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ తల్లిని అవమానించారు

**-చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్**



**ఉప్పల్ 17 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు వ్యతిరేకంగా, బీఆర్ఎస్ పార్టీ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈ రోజు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్లోని బీరప్ప గడ్డ మోడ్రన్ లైబ్రరీ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు , అనంతరం తెలంగాణ భవన్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు సచివాలయం వద్ద తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచరని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, కాకుండా జగన్ ,ఫోటో బాలు,శ్యామ్,ఆకాష్ ,నరేందర్ , తదితరులు పాల్గొన్నారు.

# నౌలాయపల్లిలో లడ్డు కైవసం చేసుకున్న వెంకటేష్ బాబు



**చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం నౌలాయపల్లి గ్రామంలో వినాయకుని నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిమర్జన వేడుకల్లో భాగంగా లడ్డు వేలం పాటలో అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నేత కావలి వెంకటేష్ బాబు 92000 వేలకు 11 రోజులు విశేష పూజలు అందుకున్న గణనాధుని లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నాడు. వేలం పాటలో లడ్డును తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలపై వినాయకుని కృప ఉండాలన్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో వైభవంగా విశ్వకర్మ జయంతి







**చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ బ్రహ్మగిరి క్షేత్రంలో చేవెళ్ల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నా వరకు విశ్వ కర్మలు హెూమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ జయంతి లో భాగంగా చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంత్ రెడ్డి, చేవెళ్ల మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, విశ్వకర్మ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్సు కూడా కనిపెట్టలేని ఎన్నో అద్భుతమైన కట్టడాలు సృష్టించారని తెలిపారు. ఆయన దేవతలచేత కూడా పూజలు అందుకున్నారన్నారు. చేతి వృత్తి దారులకు ఆరాధ్య దైవం విశ్వకర్మ అన్నారు. కార్మికులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు అవుసుల శ్రీనివాస చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.శంభు లింగాచారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస చారి, ఉపాధ్యక్షులు వి. ఆనంద్ చారి, ఎ రాఘవేంద్ర చారి, కోశాధికారి వేణుగోపాల చారి, సీనియర్ జర్నలిస్ట్ వడ్ల శ్రీనివాస చారి, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆలయ కమిటీ అధ్యక్షులు లింగాచారి, ప్రధాన కార్యదర్శి మాణిక్యం చారి, ఆలయ ప్రధాన పూజారి రాఘవేంద్ర చారి, లీగల్ అడ్వైజర్ బాలస్వామి, మాజీ అధ్యక్షులు మోనా చారి, ఆనందం చారి, మాజీ ఉపాధ్యక్షుడు యాదగిరి చారి, విశ్వకర్మ కమిటీ సభ్యులు శేఖర్‌చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం వల్లే మానవ మనుగడ





- మండల ప్రత్యేక అధికారి పద్మజరమణి
- ఎంపీడీఓ నరేందర్ రెడ్డి
- కలెక్టర్ ఆదేశాలతో స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాలు
- స్వచ్ఛత హి సేవ పట్ల ప్రతిజ్ఞ, అన్ని గ్రామాల్లో ర్యాలీ
- ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ పతాకాలు ఎగురవేత

**యాచారం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

స్వచ్ఛత వైపు వేసే ప్రతి అడుగు గ్రామాల్లోని పరిసరాలన్నీ స్వచ్ఛంగా ఉండేందుకు దోహదపడతాయని మండల ప్రత్యేక అధికారి పద్మజారమణి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు గ్రామాల్లో నిర్వహించనున్న స్వచ్ఛత హి సేవ - 2024 పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం యాచారంలో మొదటి రోజు మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఇతరులు మొక్కలు నాటారు. స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞతోపాటు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో మాట్లాడుతూ..మొక్కల పెంపకం వల్లే మానవ మనుగడ సాధ్యమని మొక్కల పెంపకం విరివిగా చేపట్టడం వల్ల భావితరాలు కాలుష్య రహిత వాతావరణంలో జీవించేలా చూడాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందన్నారు. గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పరిసరాల పరిశుభ్రతకు పాటుపడడం అందరి బాధ్యత అని పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటూనే పరిసరాల పరిశుభ్రత లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారంతా ప్రతిజ్ఞ నిర్వహించారు. సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, ఏపీఓ లింగయ్య, ఈసీ శివశంకర్ రెడ్డి, ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సిబ్బంది ఆశ వర్కర్లు, పారిశుద్ధ్య సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





**-త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో జి ఐ ఐ సీ చైర్మన్ టి .నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా ఎస్పీ రూపేష్, లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ, కలెక్టరేట్లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. త్యాగాల ఫలితమే తెలంగాణ అని, ప్రజా పరిపాలన వైపు అడుగులు వేస్తూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులకు జోహార్లు తెలిపారు. నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులుకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిస్తున్నామని వివరించారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తూ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అంకితభావంతో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాలనయంత్రంగానికి అభినందనలు తెలిపారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**-జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు**



**సంగారెడ్డి , సెప్టెంబర్ 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణం లో మహాత్మాగాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు , జిల్లా పరిషత్ కార్యాలయములో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమంలో జాతీయ జెండాను జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జడ్పీసీఈఓ జానకిరామ్ , ఆర్ డి ఓ రాజు , ఈ ఈ పి ఆర్ జగదీష్ ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .



## మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పరిపాలన దినోత్సవం వేడుకలు...




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు స్వాగతం పలికారు. కలెక్టర్ గౌతమ్ పొత్రు అనంతరం జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, డీసీపీ కోటిరెడ్డి, మాజీ శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు అరవింద్ రెడ్డి, మేకల మైఖేల్, దేవసహాయం రవి, లక్ష్మీనారాయణ, మహిళా నాయకురాలు రేష్మ, శ్రీధర్ చారి, శ్రీకాంత్ గుప్త, మల్లేష్ యాదవ్, గిరి నాయుడు, మోయిజ్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం





**కాప్రా జవహర్ నగర్ సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి)**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముత్తుస్వామి కాలనీలో గల శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మందిరంలో ఆలయ చైర్మన్ ముచ్చర్ల వెంకటాచారి ఆధ్వర్యంలో 28వ సంవత్సరం సందర్భంగా విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకర్ గౌడ్ మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆ వీరబ్రహ్మేంద్రస్వామిని కోరుకున్నానని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆకునూరి నరేష్ చారి, సుధాకర్ చారి, వడ్ల రవీందర్ చారి, చందు చారి, వల్లబోజు నరేందర్ చారి, కాసోజు యాదగిరి, సుధాకర్, వెంకటేశ్వర్లు, యాదగిరి, భాస్కర్ చారి, శ్రీను చారి, స్థానిక ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోయిరావయ్య పార్వతీ తనయ

-తొమ్మిది రోజులపాటు గణనాథునికి ప్రత్యేక పూజలు



నందిగామ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):

నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో యువతేజ యూత్ ఆధ్వర్యంలో నిలిపిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లడ్డు వేలంపాట నిర్వహించారు ఈ వేలం పాటలో రంగాపూర్ గ్రామానికి చెందిన గుండె కృష్ణ తనయుడు గుండె అఖిల్ 26వేల రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు పొరగాలం కాకుండా భక్తితో గణనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి సాంబయ్య, జాకారం మనీష్, కార్తీక్, కావలి పవన్, కావలి శరత్, గుండె సందీప్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఎల్బీనగర్ పరిధిలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగినటువంటి విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జరిగిన విశ్వ కర్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విశ్వ కర్మలు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ జయంతి లో భాగంగా శాసనసభ మాజీ స్పీకర్ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు వృత్తి తో పాటు విద్యా రాజకీయ రంగాల్లో అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా అన్నారు అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు లాలాకోట వెంకటాచారి మాట్లాడుతూ విశ్వాన్ని సృష్టించిన వాడే విశ్వబ్రాహ్మణ గుర్తు చేశారు. దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్సు కూడా కనిపెట్టలేని ఎన్నో అద్భుతమైన కట్టడాలు సృష్టించారని తెలిపారు. ఆయన దేవతలచేత కూడా పూజలు అందుకున్నారన్నారు. చేతి వృత్తి దారులకు ఆరాధ్య దైవం విశ్వకర్మ అన్నారు. కార్మికులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పర్వతం శ్రీనివాస్ చారి అధ్యక్షతనలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ గీత కార్మిక పారిశ్రామిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు మారోజు రామాచారి పోలీసు రమేష్ చిలుకూరి లక్ష్మీ నరేష్ చారి కొండల చారి సింహాద్రి చారి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం







-ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలని ఉత్సాహంగా విధులలో చేరామో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగించాలి

-జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్

సంగారెడ్డి, సెప్టెంబర్ , 17 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 8:30 గంటలకు జిల్లా యస్.పి. శ్రీ చెన్నూరి రూపేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేసి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలోనే ఉండేది. ఆనాటి కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో విజయవంతమై, 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం 5 గంటలకు మీర్ ఉస్మాన్ అలీఖాన్ రేడియో ద్వారా ఉపన్యాసం ఇస్తూ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో అంతర్భాగం అని ప్రకటించారన్నారు. అప్పటి వరకు నిజాం నిరంకుశ పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడం జరిగింది. కావున ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం అన్నారు. ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలని ఉత్సాహంగా విధులలో చేరామో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగించాలన్నారు. తమకు



కేటాయించిన విధిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే దేశానికి సేవ చేసినవారం అవుతామని, ప్రతి ఒక్కరు తమ విధిని శ్రద్ధగా, అంకిత భావంతో నిర్వర్తించి, దేశ సేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ ఎ. సంజీవరావ్, సంగారెడ్డి డి.యస్.పి. సత్తయ్య గౌడ్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ.కళ్యాణి, యస్.బి. ఇన్స్పెక్టర్ విజయకృష్ణ, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఐ.టి. ఇన్స్పెక్టర్ రమేష్ ఆర్.ఐ.లు రామరావ్, డానియోల్, యస్.బి., డి.సి.ఆర్.బి. యస్.ఐ.లు సూపరింటెండెంట్ లు అశోక్, వెంకటేశం, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవర యంజాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ఉప్పల్ 17 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

ఈరోజు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మున్సిపల్ 4 వ వార్డు కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,జాతీయ పతాకావిష్కరణ చేశారు, హైదరాబాద్ విలీనదినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వలందాస్ మురళి గౌడ్,కందాల రాము,మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి తిగుళ్ళ మురళి గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు భీమిడి కొండల్ రెడ్డి,మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట జగదీష్,మాజీ వార్డు సభ్యులు కందోజి బిక్షపతి,రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్ గౌడ్,మున్సిపల్



కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సుతారిగూడెం దుర్గయ్య,వార్డుల కాంగ్రెస్ అధ్యక్షులు తలగామ జగన్,నాలిక మహేందర్,కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,గట్టు ప్రదీప్ కుమార్,కొకుర్ లక్ష్మణ్,నానిగళ్ళ శ్రీనివాస్,మిర్యలకార్ సాయి,యూత్ కాంగ్రెస్ నాయకులు గుడిసెనీ సాయికృష్ణ,కట్ట హర్షరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# యెన్నెపల్లి మహా గణపతి లడ్డు 7 లక్షల 71 వెయ్యికి గణేష్ లడ్డుని కైవసం చేసుకున్న కావలి సుభాష్ ముదిరాజ్





-గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు
-వెళ్లి రావయ్య గణపయ్య
-యెన్నెపల్లి 1974 నుండి 2024 వరకి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. మొట్ట మొదటగా సంగం రామేశ్వరయ్య ఆధ్వర్యంలో చేసిన పండగ
-ఊరురా ఊరురా గల్లి గల్లి బస్తీ బస్తీ పూజలు అందుకున్న గణనాథుడు
-కన్నుల పండుగగా ఏకదంతుడి శోభాయాత్ర
-ప్రశాంతంగా ముగిసిన గణపతి నవరాత్రులు
-పెద్దల మాట జగదాటమ్
-ఆతరం పెద్దల అడుగుజాడల్లో ఈతరం యువత

మొయినాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)

పెద్దల మాట జగదాటమ్ మా పెద్దలు ఆనాటి నుండి ఈనాటి వరకి ఐక్యమత్యంగా ఒకేరోజు నిమజ్జనం చేస్తారు.అని యెన్నెపల్లి గ్రామస్తులు తెలియజేశారు. లడ్డు వేలం అనుబంధ గ్రామం జీవన్ గూడ లడ్డు 4 లక్షల 10 వెయ్యిల 500. ముదిరాజ్ సంగం ప్రైమరీ స్కూల్ దగ్గర గణపతి లడ్డు కావలి నవీన్ 1 లక్ష 30 వెయ్యిల. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉషోదయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది ఎలాంటి అవచనీయ ఘటనలు జరగకుండా వినాయక నిమర్జనం పోలీసుల సహకారంతో ప్రశాంతంగా ముగిసింది గణేశుడి నవరాత్రులు ప్రారంభమైన నాటి నుండి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవచనియ ఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు సూచనలు కూడా ఎప్పటికప్పుడు గణేష్ మండపాల నిర్వాహకులకు అందించారు. మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి సార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం భద్ర పద మాసంలో ప్రారంభమయ్యే గణేశ ఉత్సవాలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఏకదంతుడికి ఇష్టమైన పుష్పాలతో అలంకరించి పళ్ళతోపాటు అనేక రకాల పిండి వంటలను తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ ఏడాది గణపతి నవరాత్రులను భక్తులు మికిలి సంతోషంతో ఆనందంగా జరుపుకున్నారు. ఇష్ట దేవుడిని ప్రతిరోజు పూజిస్తూ గణేశుడికి ఇష్టమైన నైవేద్యాన్ని రోజుకొకటి సమర్పిస్తూ భజన కార్యక్రమంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ నవరాత్రులను భక్తులు మహా ఆనందంగా జరుపుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు భాగంగా పది రోజులుగా పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనానికి బయలుదేరారు. ఏకదంతుడి శోభయాత్రను భక్తులు ఆనందంగా వెళ్లి రావయ్య గణపయ్య మళ్ళీ రావయ్యా గణపయ్య అంటూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా అహ్లాదకరంగా జరుపుకొని వినాయక నిమర్జనం ప్రశాంతంగా జరుపుకోవడంతో ఈ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.

# విఘ్నలను తొలగించే విఘ్నేశ్వరుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



ఉప్పల్ 17 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

ఉప్పల్ గణేష్ ఉత్సవసమితి అద్వర్యం లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ దెగ్గర ఏర్పాటు చేసిన చేసిన మహా గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మందముల పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ విఘ్నలను తొలగించే ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ముస్తి ప్రభాకర్ ,మంద సుమన్ రెడ్డి ,పాలకుర్తి ప్రవీణ్ ,తులసి లింగాల ఐలేష్ ,సంతోష్ , పాలడుగు లక్ష్మణ్ ,మంద మురళీకృష్ణ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి ,హనుమంత్ ,రాఘవేందర్ గుప్తా ,కాలనీ అసోసియేషన్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాలిక్ ట్యూబ్ యూనిట్ ప్రారంభించిన గుడ్‌లక్ ఇండియా



ఘట్కేసర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :

స్పెషలైజ్డ్ ఇంజనీర్డ్ స్టీల్ ఉత్పత్తుల తయారీదారు అయిన గుడ్‌లక్ ఇండియా రూ. 200 కోట్ల పెట్టుబడితో 50 వేల మెట్రిక్ టన్నుల స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉన్న హైడ్రాలిక్ ట్యూబ్‌ల తయారీ ప్లాంట్‌ను ప్రారంభించిందని కంపెనీ చైర్మన్, ఎండీ ఎంసి.గార్గ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నిర్మాణ యంత్రాలు, తేలికపాటి వాణిజ్య వాహనాలు, ఇతర పారిశ్రామిక పరికరాలలో అప్లికేషన్‌లను కనుగొనే అత్యంత ప్రత్యేకమైన హైడ్రాలిక్ ట్యూబ్‌లు అతుకులు లేని ట్యూబ్‌లకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తాయన్నారు. దిగుమతులకు ప్రత్యామ్నాయంగా సహాయ పడతాయన్నారు. సికంద్రాబాద్ లోని బులంద్‌షహర్‌లో ప్రారంభించిన అత్యాధునిక హైడ్రాలిక్ ట్యూబ్‌ల తయారీ ప్లాంట్ వచ్చే ఏడాది జనవరిలో వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించనుందని తెలిపారు. 219 మిమీ వ్యాసం, 15 మిమీ మందం కలిగిన హైడ్రాలిక్ ట్యూబ్‌లు అత్యంత ప్రత్యేకమైనవన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ నాణ్యమైన ట్యూబ్‌ల కోసం తయారీదారులు చాలా తక్కువ మంది ఉన్నందున, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌ల నుండి బలమైన డిమాండ్‌ను తాము ఆశిస్తున్నామన్నారు. ఈ సెగ్మెంట్ నుండి రాబడిలో మంచి వృద్ధిని తాము ఆశిస్తున్నామన్నారు.

# చేవెళ్లలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

## - మొక్కలు నాటిన ఆర్డీఓ ఎసిపి



చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలు స్వభావ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఆర్డీఓ సాయిరాం ఏసీపీ కిషన్ మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య సిఐ భూపాల్ శ్రీధర్, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి,పీఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి,ఎస్ఐ లు శ్రీకాంత్ రెడ్డి, ప్రదీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దేవర సమత రెడ్డి, ఉప సర్పంచులు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, సొసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, పాటి దామోదర్ రెడ్డి, నాయకులు గండు రవి,సయ్యద్ ఫరూక్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సాగరం ఒడికి మహాగణపతి



(ప్రజా జ్యోతి సెప్టెంబర్17/ తలకొండపల్లి)

తలకొండపల్లి మండల పరిధి రాంపూర్ గ్రామపంచాయతీ సంగాయిపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం గ్రామవాసుల్ బ్యాండ్ డిజె సౌండ్ లతో ఆటపాటలతో మహా గణపతి నిమజ్జనం పూర్తయింది.భారీ సంఖ్యలోభక్తులు తరలిరాగా వెల్జాల్ సహదేవ సముద్రంలో సంగాయిపల్లి గ్రామ పెద్దలు మహా గణపతి నిమజ్జనం పూర్తిచేశారు. మహాగణపతి కమిటీ సభ్యులు గ్రామాల ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కమిటీ సభ్యులు మండపంలో ప్రత్యేక పూజల అనంతరం శోభాయాత్ర ప్రారంభమైంది. వందలాది మంది వెంటరాగా మహా గణపతి విగ్రహం సాయంత్రం వెల్జాల్ సహదేవ సముద్రంలో చేరింది.అనంతరం నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువకులు పబ్బ సంపత్ కుమార్,పబ్బ రమేష్,రాజు శేఖర్,రాములు శ్రీకాంత్, అజయ్ కుమార్,వినోద్, శ్రీను,లాలయ్య,చెన్నయ్య, తిరుపతి,యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పడకల్ గ్రామాభివృద్ధికి కృషి చేస్తాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి



(ప్రజా జ్యోతి సెప్టెంబర్17/ తలకొండపల్లి)

తలకొండపల్లి మండల పరిధి పడకల్ గ్రామంలో అండర్ డ్రైనేజ్ నీరు పోవడానికి ఇబ్బంది ఉంది అని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తేవడం జరిగింది. వెంబడే స్పందించిన లిప్రభాకర్ రెడ్డి అండర్ డ్రైనేజ్ నిర్మాణం కోసం10 మేన్ హొల్స్ తన సొంత డబ్బులతోతెప్పించి గ్రామ నాయకులు ప్రజల సమక్షంలో అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జోగు రమేష్,మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం యాదవ్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, సంఘయపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాప తిరుపతి రెడ్డి,బురిగల నరసింహ,మాజీ వార్డు సభ్యులు రమేష్ పెద్దయ్య యాదవ్ తిరుపతయ్య గౌడ్ రామస్వామి ఎండి గౌస్,ఇప్పగల నరసింహ, రమేష్, కృష్ణ ,బషీర్ ,ఖలీల్,జ్వరం కృష్ణ సాకలి సత్తయ్య జోగు విజయకుమార్ జోగు రామచంద్రుడు బి కర్ణాకర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ వస్తాను బై బై

-గణనాథుడు గంగమ్మ తల్లి ఒడిలోకి

-కొప్పుల నర్సింహారెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

భాగ్యనగర్ ఉత్సవ సమితి నేతృత్వంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ముగించుకొని నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథులకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి స్వాగత వేదికను ఏర్పాటు చేసి ఘనంగా వీడ్కోలు పలికి అన్నదాన తీర్థప్రసాదాలు, మంచినీరు బాటిల్స్ ను ఏర్పాటు చేశారు. గణనాథులకు స్వాగత వేదిక వీడ్కోలు ఏర్పాటుచేసిన ప్రాంతాల్లో దర్శించుకోవడం జరిగింది మన్సూరాబాద్ పెద్ద చెరువు. ఎల్బీనగర్ చౌరస్తా.ఆటోనగర్. ఈ కార్యక్రమాలలో భాగ్యనగర ఉత్సవ సమితి సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, మన్సూరాబాద్ పెద్ద చెరువు వాకర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహనీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ





-ఎం ఎల్ సి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

-మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ లో ఘనంగా ప్రజాపాలన వేడుకలు

ఉప్పల్ 17 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

ఎంతోమంది మహనీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ, ఆ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మన జిల్లాను అభివృద్ధి పథంలో ముందుంచేందుకు అందరూ కృషి చేయాలని ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ గౌతం పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డి జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని, ఆ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మన జిల్లాను అభివృద్ధి పథంలో ముందుండేలా కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి జాప్యం లేకుండా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఋణభారంతో బ్రతుకు భారమైన తెలంగాణ రైతన్న నేడు రైతు నేస్తం పథకం ద్వారా అందించే రైతు ఋణమాఫీతో రైతులు గర్వంగా తలెత్తుకొని తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఇచ్చిన గ్యారెంటీలతో రాష్ట్రమంతటా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు సౌకర్యం, మహాలక్ష్మి వంట గ్యాస్ సబ్సిడి పథకం ద్వారా మన జిల్లాలో 500 రూపాయలకే అర్హులైన 74వేల 457 మంది లబ్ధిదారులకు నేటి వరకు ఒక లక్ష 72 వేల 393 గ్యాస్ సిలిండర్లను, గృహజ్యోతితో పేదల ఇంట వెలుగులు ఆడబిడ్డ కన్నీళ్లు తుడవాలన్న లక్ష్యంతో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరాల ద్వారా లబ్ధిపొందుతున్నారు. వైద్యం అందక ఏఒక్కరి ప్రాణాలు పోకూడదనే ఆశయంతో కొత్తగా 163రకాల చికిత్సలను చేరుస్తు మొత్తం 1835 రకాల చికిత్సలు, 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా సత్వర ఉచిత వైద్యం అందించడమే కాకుండా, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం క్రింద పాఠశాల విద్యార్థులకు చేసే వైద్య పరీక్షల్లో రాష్ట్రంలోనే మన జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. నాణ్యమైన విద్యతోపాటు విజ్ఞాన, నైపుణ్య, సామర్థ్యాలను పెంచుతూ విద్యార్థులను తీర్చిదిద్ది భవిష్యత్ తరాలకు ఆదర్శవంతమైన పౌరులను సమాజానికి అందించడానికై రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలను రూపకల్పన చేసి వారికి బంగారు భవిష్యత్తుకై కృషి చేస్తుందన్నారు. మాతా శిశు మరణాలు లేకుండా ఉండేందుకు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే ప్రభుత్వం ద్వారా మన జిల్లాలో 7 వందల 93 అంగన్ వాడీ కేంద్రాల ద్వారా 64 వేల 169 మంది పిల్లలకు మరియు 9 వేల 358 మంది గర్భిణీ మరియు బాలింతలకు పౌష్టికాహారం, ఇమ్యూనైజేషన్ అందిస్తుందన్నారు. అంతే కాకుండా మహిళలు, చిన్నారుల భద్రత కోసం టీ సేఫ్ యాప్ ద్వారా 24 గంటలు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. మన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరికి అందిస్తూ సామాజిక అభివృద్ధి లో ముందుకు సాగేందుకు మీరందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారుల పాడిన తెలంగాణ గీతాలు ఆహుతులను అలరించాయి.

## లడ్డూను కైవసం చేసుకున్న ఆదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

- రూ. 1,20,201 లకు గణనాథుడి లడ్డూ కైవసం
- చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు
- భక్తులు, ప్రజల కోలాహలంతో గణనాథుని నిమజ్జనం

యాచారం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):



నవరాత్రుల్లో నిర్విఘ్నంగా పూజలందుకున్న గణనాథుల విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. మండల పరిధిలోని సింగారంలో చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షులు వన్నవాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టించి గణనాథుడి వద్ద నిర్వహించిన నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉత్సవ నిర్వాహకులు గణనాథుని లడ్డూను వేలం వేశారు. లడ్డూను కైవసం చేసుకోవడంలో పట్టు విడవకుండా నువ్వా, నేనా అంటూ పోటీగా కొనసాగిన వేలంపాటలో అనేకులు పాల్గొనగా చివరికి గణనాథుడి లడ్డూను ఆదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ. 1,20,201 లకు కైవసం చేసుకున్నారు. లడ్డూను అక్కడే భక్తులకు పంపిణీ చేశారు. నిర్వాహకులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం వైభవంగా కొనసాగిన గణనాథుడి నిమజ్జనంలో భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రదర్శించిన కోలాటలతో గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. కార్యక్రమంలో యూత్ క్లబ్ చైర్మన్ నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు మాధవాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు వరప్రసాద్ రెడ్డి ఇతరులతోపాటు భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేవెళ్లలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





**చేవెళ్ల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

చేవెళ్ల పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ కృష్ణయ్య, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహనీయులు చేసిన త్యాగాలు మరువలేనివని, అమరవీరులు చేసిన పోరాటాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని అన్నారు.మహాత్మా గాంధీ స్వాతంత్ర భారతదేశ కోసం మాత్రమే కాకుండా అభివృద్ధి చెందిన దేశం కోసం కలలు కన్నారన్నారు. మహాత్మా గాంధీ భరతమాత సంకెళ్లకు స్వేచ్ఛ కలిగించారన్నారు. మన దేశాన్ని పరిశుభ్రంగా ఉంచేలా దేశానికి సేవ చేయడం మనందరి బాధ్యతని దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నేను కట్టుబడి ఉంటారని స్వచ్ఛత కోసం సమయం కేటాయిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, దేవర సమత వెంకటరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ,మాజీ ఉప సర్పంచులు, గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ మాజీ వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు, దామోదర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులు



**-బీజేపీకి అనువంత సంబంధం లేదు, మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదు**

**-సీపీఎం ఘట్కేసర్ మండల కార్యదర్శి ఎన్ సబిత సీనియర్ నాయకులు చింతల యాదయ్య**

**ఘట్కేసర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

ఘట్కేసర్ మండల పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజి గూడ రాజీవ్ గృహకల్పలో, చౌదరి గూడ గ్రామాల్లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట విలీన వార్షికోత్సవ సభ నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి ఎన్ సబిత అనంతరం రాజీవ్ గృహకల్ప సభలో సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత చౌదరి గూడలో జరిగిన సభలో చింతల యాదయ్యలు మాట్లాడుతూ ఆనాడు దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని బిజెపి ముస్లింలకు, హిందువులకు మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించి చరిత్రకు వక్ర భాష్యాలు చెప్తున్నదని అన్నారు. దీన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. తెలంగాణలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన మహోన్నతమైన పోరాటంలో దొడ్డి కొమురయ్య, షేక్ బందగి, చాన్ నాయక్, షోయబుల్లాఖాన్ లాంటి ఎందరో వీరులు అసువులుబాసారని అన్నారు. వీళ్లంతా కుల, మతాలతో సంబంధం లేకుండా భూస్వాముల అణిచివేతకు, దోపిడీకి, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డితో పాటు మగ్దూం మొహియుద్దీన్ ఉన్న విషయాన్ని మర్చిపోకూడదని అన్నారు. అలాంటప్పుడు హిందూ, ముస్లింల మధ్య పోరాటం ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో సోయబుల్లాఖాన్, షేక్ బందగి, మగ్దూం మోహినుద్దీన్, జవ్వాద్ రజ్వీ, ఆలం ఖుందుమీరి, షౌకత్ ఉస్మాని తదితర ముస్లిం నాయకులు నిజాం పైన పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రజలను పట్టిపీడించింది, వెట్టిచాకిరి చేయించుకున్న వారిలో విసునూరు రాంచంద్రారెడ్డి, జన్నారం ప్రతాపరెడ్డి లాంటి హిందువులైన జమీందారులు, జాగిర్దారులు, దొరలు, దేశ్ ముఖ్ లు, భూ స్వాములు, పటేల్, పట్వారీలే మెజారిటీగా ఉన్నారని, వీరి ఆగడాలకు వ్యతిరేకంగానే ప్రజలంతా కుల, మతాలకతీతంగా ఐక్యంగా సాగించిన పోరాటాన్ని మతం పేరుతో ఎలా వక్రీకరిస్తారని ఆయన విమర్శించారు. బిజెపి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులుమితే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజలు వాస్తవ చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం, దున్నేవాడికే భూమి కావాలని పోరు చేసిన అమరుల త్యాగాలకు మతం రంగు పులిమే మతోన్మాద చర్యలను ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. ఇది ప్రజల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా బలిదానం చేసిన రైతాంగ సాయుధ పోరాట అమరుల త్యాగాలను కించపరచడమేనని అన్నారు. అమరులను గుర్తు చేసుకోవడం అంటే, మతోన్మాదుల ఆగడాలకు, కార్పొరేట్ సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ అమరులు చూపిన బాటలో పయనించడమేనని, నేడు మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు కే.అలివేలు, జి.నాగమణి, సిహెచ్.అరుణ, బి.సునీత దేవి, ఏ.రాణి, కే.అనసూయ, ఎం.సాయమ్మ, కే.రాజిరెడ్డి, ఎస్.ప్రవీణ్, ఎన్.సుబ్బయ్య, సరళ, కే.పార్వతమ్మ , బి.భారతమ్మ, నవనీత, లక్ష్మి, లలిత, వాణి, రాజేశ్వరి, కే.జానకి, పుష్ప, గౌరీ పాల్గొన్నారు.




# ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాలు జరిగేలా చూడాలి

**-అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ**

**-సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్విఘ్నంగా సాగేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన ప్రదేశాలను వారు పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియ ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు నిమజ్జన ప్రదేశాల్లో అమర్చిన క్రేన్స్ వద్ద పరిస్థితులను ముఖ్యమంత్రి పరిశీలించారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బందితో మాట్లాడారు. మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకునేలా సిబ్బందికి మూడు షిఫ్టుల్లో విధులు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం కోసం వచ్చిన భక్తులను పలకరించారు. అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈకార్యక్రమంలోముఖ్యమంత్రి వెంట పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు జీహెచ్ఎంసీ మేయర్, కమిషనర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మృతి కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ కండెమోని శ్రీశైలం దోకూరు ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సాయం

**(ప్రజా జ్యోతి సెప్టెంబర్17/ తలకొండపల్లి)**



తలకొండపల్లి మండల పరిధి దేవుని పడకల్ గ్రామంలో సోమవారం బక్కి మణెమ్మ మృతి చెందారు.విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం తన సహచరులతో కలిసి వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతుగా 3000 వేల రూపాయల సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి తరుపున 3000 వేల రూపాయలు,ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మృతురాలి కుమారులు స్వామి, శ్రీను గ్రామ నాయకులు మేస్త్రీ కృష్ణయ్య,రామస్వామి, పాండు,సత్యం, శంకర్,యాదయ్య, కృష్ణ,ఆంజనేయులు, శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు ఏర్పాటు




ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం వారు నిమజ్జన కార్యక్రమంలో భక్తులకు నీటి సరఫరా శిబిరం ఎల్బీనగర్ చౌరస్తా వద్ద నిర్వహించినారు హైదరాబాద్ మెట్రో పాలిటన్ నీటి సరఫరా ప్రభుత్వ ఆదేశాల మేరకు చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఈ ప్రేమ్ కుమార్ బి కృష్ణ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా

– ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన

– మండల పార్టీ అధ్యక్షులు రాజ గౌని రాజా గౌడ్




రాయపోల్ ,సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం పురస్కరించుకొని మంగళవారం రాయపోల్ మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ చేయడం జరిగిందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజ గౌని రాజా గౌడ్ అన్నారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజ గౌని రాజా గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి బాగన్న గారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆరోగ్యం నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా చేయడం 10సంవత్సరాల నుండి తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరపాలని ప్రతి బిజెపి కార్యకర్త కొట్లాడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ప్రతి బిజెపి కార్యకర్త గెలుపుగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరాన్ని కాపాడిన తెలంగాణ బిజెపి కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చెరుకు రాజిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు మా దాస్ వెంకట్ గౌడ్ .మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి ఓ బి సి మండల అధ్యక్షులు నాంసాని స్వామి దళిత మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు బిజెపి మండల ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్ అందిపూర్ రాజు గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి బిజెపి నాయకులు సత్యనారాయణ గౌడ్ షాదుల్లా కొంగరి శ్రీకాంత్ సత్యపాల్ రెడ్డి బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఛిద్రమైన రోడ్లతో అదుపు తప్పుతున్న వాహనాలు

- మండలంలో పాడైపోయిన రోడ్లకు చర్యలేవి.
- వందల వాహనాలు తిరిగే రోడ్లపై అధికారుల నిర్లక్ష్యం
- వెల్లువెత్తుతున్న ప్రజల, ప్రయాణికుల విమర్శలు
- మరమ్మతులతో ప్రయాణికుల అవరోధాలు తీర్చాలి
- తాత్కాలిక ప్రాతిపదికనైన మరమ్మతులు చేపట్టాలి
- సంబంధిత అధికారులను కోరిన ప్రయాణికులు

యాచారం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):



ఇటీవల కురిసిన వర్షాలతో మండలంలోని పలు గ్రామాల్లో అనేక చోట్ల రోడ్లు ధ్వంసమై ఛిద్రం కాగా అస్తవ్యస్తమైన రోడ్లతో ప్రయాణికులకు, పాదాచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మేడిపల్లి నుంచి యాచారం వెళ్లే రహదారిలో సాలి చెరువు అలుగు వద్ద అకాల వర్షాలకు రోడ్డు గుంతల మయమై ప్రయాణికుల పాలిట అవరోధంగా పరిణమించింది. ఈ రోడ్డుతో పాటు మండలంలోని అనేక గ్రామాల్లో రోడ్లపై ఆయాచోట్ల రోడ్లన్నీ గుంతలమయమై దర్శనం ఇస్తున్నాయి. వందలాది మంది నిత్యం వాహనాలపై ప్రయాణిస్తుంటారని పాడైపోయిన రోడ్ల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రోడ్ల అభివృద్ధి అధికారుల చర్యలు కొరవడ్డాయని ప్రజలు విమర్శిస్తున్నారు. అస్తవ్యస్తమైన రోడ్లతో ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని ఒక్కోచోట రోడ్డు ఎక్కడుందో వెతుక్కోవలసిన పరిస్థితి నెలకొందన్నారు. కొన్నిచోట్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రాళ్లు తేలి చోదకుల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సింగిల్ రోడ్డు ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు పాస్ కాలేని పరిస్థితి ఉందని పైపెచ్చు విధ్వంసంమైన రోడ్లతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొందని వాహనాలు అదుపుతప్పితే పరిస్థితి ఏంటని.? ప్రయాణికులు ప్రజలు, వాపోతున్నారు. సింగల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించడం పక్కన పెడితే అక్కడక్కడ గుంతలమయమై ఉన్న రోడ్డును మరమ్మతులు చేపడితే ప్రయాణికులకు ఉన్న అవరోధాలను తొలగించిన వారవుతారని శాశ్వత ప్రాతిపదికన లేకపోయినా తాత్కాలిక ప్రాతిపదికన సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.



# అనధికారిక నిర్మాణాలను కూల్చివేయడానికి ఇలాంటి అనుమతులేవీ అవసరం లేదని స్పష్టం

-సుప్రీంకోర్టు సంచలన తీర్పు

ఉప్పల్ 17 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

బుల్డోజర్ జస్టిస్ పేరుతో నేర కార్యకలాపాలకు పాల్పడినట్లు అనుమానిస్తున్న వారి ఇళ్లు, నిర్మాణాలను కూల్చివేయడంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పునిచ్చింది. కోర్టు అనుమతి తీసుకున్న తరువాతే కూల్చివేతలు చేపట్టాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కూల్చివేతలపై అక్టోబర్ 1వ తేదీ వరకు స్టే విధించింది. ఇదే సమయంలో అనధికారిక నిర్మాణాలను కూల్చివేయడానికి ఇలాంటి అనుమతులేవీ అవసరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. అక్టోబర్ 1వ తేదీ వరకు తమ ఆదేశాలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది.తదుపరి తేదీ వరకు కోర్టు అనుమతి తీసుకోకుండా కూల్చివేతలు చేపట్టకూడదు. అయితే, ప్రభుత్వ స్థలాలు, ఫుట్‌పాత్‌లు, రైల్వే లైన్‌లు, బహిరంగ ప్రదేశాల్లో అనధికారిక నిర్మాణాలకు ఈ ఆర్డర్ వర్తించదు. అని కోర్టు స్పష్టం చేసింది.చట్టపరమైన, శిక్షార్హమైన చర్యల్లో నేరారోపణలు ఎదుర్కొంటున్న నిందితుల ఇళ్లను, దుకాణాలను బుల్డోజింగ్ చేయకుండా నిరోధించాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. మునుపటి విచారణలో అత్యున్నత న్యాయస్థానం ఈ



బుల్డోజర్ జస్టిస్‌ను తీవ్రంగా తప్పుపట్టింది. దేశ వ్యాప్తంగా కూల్చివేతలపై మార్గదర్శకాలు అవసరం అని పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పును సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కూల్చివేతలు చట్టవిరుద్ధమని ఒక సామాజికవర్గాన్నే లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపడుతున్నారనే వాదన పూర్తిగా అవాస్తవం అన్నారు. ఈ వాదనలు కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. ఇప్పటి వరకు కూల్చిన వాటిలో ఏది అసంబద్ధంగా కూల్చివేశారో ఒక ఉదాహరణ ఇవ్వాలని, అసలు కారణాన్ని తాము వెల్లడిస్తామని మెహతా అన్నారు. చట్టవిరుద్ధమైన నిర్మాణాలకు నోటీసులు ఇచ్చిన తరువాతే కూల్చివేతలు జరుగుతున్నాయని సొలిసిటర్ జనరల్ స్పష్టం చేవారు.మరోవైపు పిటిషనర్ల తరఫు న్యాయవాదులు సీయూ సింగ్, ఎంఆర్ శంషాద్ , ఎస్‌జీ వాదనలను ఖండించారు. అక్రమ కూల్చివేతలు కొనసాగుతున్నాయని, సమస్య తీవ్రంగా ఉందని కోర్టుకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను అక్టోబర్ 1వ తేదీకి వాయిదా వేసింది.

# తలకొండపల్లి మండల పరిధి పలు గ్రామాలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

(ప్రజా జ్యోతి సెప్టెంబర్17/ తలకొండపల్లి)

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి మండల పరిధి పలు గ్రామాలలో మంగళవారం వెల్జాల్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జాతీయ జెండా ఎగరవేసిన స్పెషల్ ఆఫీసర్ ఎం పి ఓ,ఎస్. రఘు రైతు వేదిక,వెటర్నరీ హాస్పిటల్ లో జెండావిష్కరణ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీటీసీ అంబాజీ,మాజీ ఉపసర్పంచ్ అజీజ్, గ్రామపంచాయతీ సెక్రెటరీ శరత్,వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ హరీష్ రెడ్డి, అగ్రికల్చర్ ఏఈవో శిరీష,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,విష్ణు వర్ధన్ యాదవ్,మండల కాంగ్రెస్ మైనార్టీ చాలా అధ్యక్షులు ఎండి ఆరిఫ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అబ్బాస్,శేఖర్ రెడ్డి,లింగ యాదవ్,పెంటయ్య గౌడ్,రవీందర్ గౌడ్ ,అంగన్వాడీ టీచర్లు,మహిళా తదితరులు



# చరిత్రను వక్రీకరిస్తున్న ఖాసీం రజ్వి వీరసావర్కర్ వారసులు



–సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ

**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం రాజు రాచరికపు పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ అన్నీ వర్గాల ప్రజలు మట్టి మనుషులు నడిపిన ప్రజాపోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ టీ నరసింహ అన్నారు.నిజాం రాజుకు అనుకూలంగా గ్రామాలలో పట్టణాలలో పటేల్ పట్వారి జాగిర్దర్, దేశ్ ముక్ లు ప్రజలను ముఖ్యంగా మహిళలను పిల్లలను కూలీలను నిరంకుశంగా హింసిస్తూ వేధించిన వాళ్ళ లో హిందూ మతానికి చెందిన వాళ్ళే అధికమనే విషయం మతోన్మాద పార్టీలు గుర్తెరగాలన్నారు.ఎక్కువ సంఖ్యలో బాధ పడ్డవారు హిందువులనే విషయం కూడా ఆత్మ శోధన చేసుకోవాలన్నారు,సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు పార్టీ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి ఆధ్వర్యంలో భూ పోరాట కేంద్రం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ –3 లో ఏర్పాటు చేసిన 76 వ వార్షికోత్సవ సభ లో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తో కలసి మాట్లాడుతూ ప్రపంచంలో జరిగిన అతి పెద్ద ఉద్యమం తెలంగాణ సాయుధ పోరాటమని ఈ పోరాటం లో సుమారు 4 వేల మంది కమ్యూనిస్ట్ నాయకులు అమరులయ్యారని,10 లక్షల ఎకరాల సాగు భూమిని పేదలకు పంచారాని,3 వేల గ్రామాలు నిజాం సర్కార్ నుంచి విముక్తి పొందాయని అందుకే ఇది మట్టి మనుషుల ప్రజా పోరాటామని అన్నారు ఇందులో ముస్లిం హిందూ ఇతర మతాల ప్రజలు ఉమ్మడి ఉద్యమమనే విషయాన్ని గుర్తు చేశారు.చరిత్ర ను వక్రీకరించి వాస్తవాలను కప్పిపుచ్చి మనుషుల మధ్య చిచ్చు పెడితే ఈ తెలంగాణ



సమాజం క్షమించదని ఖబర్దార్ ఖాసీం రజ్వీ వీర సావర్కర్ వారసులరా అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు.తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని అధికారికంగా ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆ అమరవీరుల వీర తెలంగాణ వారసులుగా భారత కమ్యూనిస్ట్ పార్టీ పేదలకు ఇంటి స్థలాలకోసం ఉద్యమాలు చేస్తుందని,సాగు చేసుకుంటున్న పేద రైతులకు భూమి పట్టాలు ఇచ్చేందుకు సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.రైతులకు సకాలంలో రుణ మాఫీ రైతు భరోసా చెల్లించాలన్నారు, ట్యాంక్ బండ్ పైన అమర వీరుల విగ్రహాలు నెలకొల్పాలన్నారు.ఈ సందర్భంగా అమరవీరుల స్మృతి చిహ్నాలకు తెలంగాణ రైతాంగ పోరాటా పిలుపు నిచ్చిన మహా నాయకుల చిత్ర పటాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ,జిల్లా కార్యవర్గ సభ్యులు,సామిడి శేఖర్ రెడ్డి,కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్,వేణుగోపాల్ చారీ, కేతరాజు నర్సింహా,వట్టి నవనీత,కాటి అరుణ, తైలి మధు,శ్రీదేవి,తోకల రాంరెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు యేశాల నర్సింహా,పొన్నాల యాదగిరి,చిత్ర శేఖర్ నారాయణ రెడ్డి,నారాయణ యాదగిరి,వినోద్, సుజాత, దేవమ్మ, వీరేష్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



– దేశ ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

**చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల పట్టణ కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలో బిజెపి నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసి బిజెపి నాయకులు మోడీ పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ



సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అత్తేలి అనంతరెడ్డి మాట్లాడుతూ... మైనార్టీ ఓటు బ్యాంకు కోసం గత బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదని విమర్శించారు. చేవెళ్ల బిజెపి తరఫున దేశ ప్రధాని మోడీకి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.మోడి నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందుతుందన్నారు. ప్రజల కోసం, దేశం కోసం ఆలోచన చేసే మోడీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జయసింహారెడ్డి, అభిషేక్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తొలిసారిగా క్రేన్ సహాయంతో గణపతుల నిమజ్జనం



**చేర్యాల(ప్రజాజ్యోతి):**

చేర్యాల మండల కేంద్రంలో సోమవారం జరిగిన గణేశ నిమజ్జనం సీఐ ఎల్ శ్రీను, ఎస్సై నీరెష్ , మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణలో జరిగాయి. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలు వైభవంగా జరిగాయి.మండల కేంద్రంలోని కుడి చెరువు వద్ద వైభవంగా వినాయకుని నిమజ్జనాలు కొనసాగాయి. గణేశ మండపం నిర్వాహకులు పలు కూడల్ల వద్ద బాణసంచా పేల్చుతు సంతోషంగా భక్తి శ్రద్ధలతో మహా గణపతులను ఊరేగింపుగా నిర్వహించారు. గణేష్ మండపాల నిర్వాహకులు మాట్లాడుతూ తొలి సారిగా చేర్యాల పట్టణ కేంద్రంలోని కుడి చెరువు వద్ద క్రేన్ సాయంతో చెరువులో గణపతుల నిమజ్జనం చేయడం చాలా సంతోషకరమని వ్యక్తం చేశారు. వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరగడానికి సీఐ ఎల్ శ్రీను, మున్సిపల్ సిబ్బంది,విద్యుత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది చర్యలు చేపట్టారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చిన్నకోడూర్, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**

మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుడు వెంకటాపూరం సురేష్ ఆరోగ్యంతో మృతి చెందడం పట్ల వారి కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 5000 రూపాయలు సహాయ సహకారం అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు జేరిపోతుల రమేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక కుటుంబాన్ని సహాయ సహకార అందజేసి ఎల్లవేళలా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరాజు రమేష్, ఉపాధ్యక్షులు బ్రహ్మం, కార్యదర్శి రడం చంద్రం, సంఘం సభ్యులు జే పెద్దలక్ష్మణ్,బాలయ్య, యోహన్ ,మాణిక్యం,నర్సయ్య, లక్ష్మణ్,అబ్రహం, లింగం, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరణ



చేర్యాల ప్రజాజ్యోతి :

ప్రజాపాలన లో భాగంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమ్ము రవి పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్ మార్కెట్ చైర్ పర్సన్ నల్లానాగుల శ్వేతా వెంకటచారీ కౌన్సిలర్లు చెవిటి లింగం తుమ్మలపల్లి లీలా సంజీవులు ఆడేపు నరేందర్ ముస్త్యాల యాదగిరి సీనియర్ నాయకులు పుర్మ ఆగం రెడ్డి ఆడేపు చంద్రయ్య కొమ్ము నరసింగరావు పర్వాటకం లక్ష్మారెడ్డి ఉడుముల బాల్రెడ్డి డైరెక్టర్లు పాల లక్ష్మీ నారాయణ తడక లింగం పి ఎ సి ఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ వైస్ చైర్మెన్ వెలుగల శ్రీనివాస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయా రెడ్డి, తుమ్మలపల్లి శ్రీనివాస్, కాటం శ్రీనివాస్, బుడిగే రమేష్, అంబాల రాము గౌడ్, పోతుగంటి ప్రసాద్,చింతల మల్లేశం,పచ్చిమడ్ల వెంకటయ్య,కాటం మల్లేశం,గుస్క కృష్ణ,రంగు శంకర్, పిల్లి విజయ్, ఖాత శ్రీనివాస్,పచ్చిమడ్ల సత్యం గౌడ్, ఎర్రమైసగల్ల గణేష్, బండి శ్రీనివాస్,మల్లిగారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం



తొగుట సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి)

ఆపదలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగాఉంటామనికాంగ్రెస్ మండలపార్టీఅధ్యక్షుడు అక్కంస్వామి అన్నారు. ఇటీవల కాలంలో మండల పరిధిలోని కాన్గల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త స్వామి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం రోజున పరామర్శించి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా అక్కం స్వామి మాట్లాడుతూ దొమ్మాట స్వామి కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిట్ల సత్తయ్య.కిసాన్ సెల్ మండలఅధ్యక్షుడు సిద్ది శ్రీనాకర్ రెడ్డి. ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ మండలప్రధాన కార్యదర్శి ఉపలయ్య. మండల కోశాధికారి భూపాల్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోచయ్య.గ్రామ కమిటీ బషిర్.నాయకులు గంటరవి. కొంగరి నరసింహులు చిక్కుడుబాలమల్లు బిక్షపతి. భాస్కర్ రెడ్డి పిట్ల సత్యనారాయణ బ్రహ్మానందరెడ్డి కరుణాకర్ రెడ్డి.బత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవుడికి చెట్లే ఆధారం



జగదేవపూర్, సెప్టెంబర్17(ప్రజాజ్యోతి)

ప్రపంచ మానవాళి మనుగడ సాధించాలంటే చెట్లే జీవ న ఆధారం అని జగదేవపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామం లో స్వచ్ఛత హి సేవ లో భాగంగా చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పాల్గొని మొక్కలు నాటారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా ప్రతీ గ్రామ పంచాయతీ లో మొక్కలు నాటారు అని అన్నారు. ప్రతీ ఒక్కరు ఈ రోజు తన తల్లి పేరు పై మొక్కలు నాటాలని, నాటిన ప్రతీ మొక్కను రక్షించి భావి తరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు,పంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరణ



చేర్యాల ప్రజాజ్యోతి :

చేర్యాల పట్టణ కేంద్రంలోని చేర్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో చైర్మన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్, తుమ్మలపల్లి లీల,కో ఆప్షన్ సభ్యులు ఆరోగ్య రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ ఎస్.నాగేందర్,మేనేజర్ ప్రభాకర్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణ,వార్డు ఆఫీసర్లు, మున్సిపాలిటీ సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలి

- నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలి
- 28న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి
- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



జగదేవపూర్, సెప్టెంబర్17(ప్రజాజ్యోతి)

జిల్లాలో కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి, నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈఎస్ఐ పీఎఫ్ చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని 28న జరుగు చలో కలెక్టరేట్ కార్యాలయం జయప్రదం చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం జగదేవపూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుండి ఐదు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని, కార్మికులందరికీ ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాలు దాటిన కార్మికులను పర్మినెంట్ చేయడం లేదని అన్నారు. పెరుగుతున్న ధరలతో కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఆందోళన ఎదుర్కొంటున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు 26 వేల రూపాయల సవరించకుండా కేవలం బేసిక్ వీడియో కలిపి కనీస వేతనంగా 12 వేల రూపాయలు నిర్ణయించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలి లేకుండానే డాక్టర్ అక్ట్రాయిడ్ ఫార్ములా పాటించకుండా, 1952 లో జరిగిన 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్ణయించిన విధానం లేకుండ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. జిల్లాలో పరిశ్రమలు కనీస వేతనాలు అమలు చేయడం లేదని, 12 గంటల పని విధానం అమలు చేస్తూ కార్మికులను పాల్పడుతుందని చట్టబద్ధ సౌకర్యాలు అమలుచుకోవడం లేదని అన్నారు. పరిశ్రమ యజమానులు తీవ్రమైన శ్రమ దోపిడీకి పాల్పడడం జరుగుతుందని అన్నారు. 28న జరిగే కలెక్టరేట్ ముట్టడిలో కార్మికులను పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నర్సింలు యాదగిరి బిక్షపతి పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

రాయపోల్ సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి)

శ్రీ శ్రీ వీరట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని దౌల్తాబాద్ మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య ఆధ్వర్యంలోజయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ కి పూజ నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు బాల చారి, దుబ్బాక నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు నాగరాజు, కిషన్ చారి, శ్రీనివాస్ చారి, శివకుమార్, అశోక్ చారి, వెంకటేష్, రాజు చారి, యాదగిరి చారి, భాస్కర్ చారి,చంద్రం, సద్గుణ చారి,లక్ష్మణ్ చారి, ఉపేందర్, ప్రభాకర్,నరసింహ చారి,



తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

-సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

నాటి దొరలు, దేశముఖ్ లు, రజాకారుల మూకలను తరిమికొట్టి తెలంగాణకు విముక్తి కలిగించింది కమ్యూనిస్టులేనని, అదే స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న నేటి పాలకులను తరిమికొట్టాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు.మంగళవారం రోజున ఎడ్ల గురువారెడ్డి భవన్ వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ను ఆయన ఎగురవేశారు.అనంతరం మంద పవన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎంతో ఉందని, భూమి కోసం, భుక్తి కోసం, అణగారిన వర్గాల కోసం ముఖ్యంగా రైతుల సమస్యల గురించి, రజాకారుల రాజకీయ పాలనను అంతమొందించడంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు. 1947 సెప్టెంబర్ 11న అమరవీరులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దుం మోహియుద్దీన్ పిలుపుతో మహోద్యమం ప్రారంభం అయ్యిందని, వారి నాయకత్వంలో సాగిన సాయుధ పోరాటం వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూ భాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసిందన్నారు. అదే ప్రమాదకర పరిస్థితులు ప్రస్తుతం దేశంలో నెలకొన్నాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బిజెపికి లేదని, ఈ పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకోవడం, ఉత్సవాలకు సిద్ధం కావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదిలక్షల ఎకరాల భూమిని ఈ పేదలకు పంచిన ఘనత సిపిఐ కే దక్కుతుందని తెలిపారు. గత పది ఏళ్లగా నియంతలాగా వ్యవహరించిన కేసీఆర్ ప్రభుత్వం విలీన దినోత్సవం అధికారికంగా నిర్వహించలేదని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విలీన దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవంగా అధికారికంగా వేడుకలు నిర్వహించడం సంతోషకరమని ప్రజాసమస్యలపై దృష్టి సారించి ప్రజలకు మేలు చేసే విధంగా పాలన ఉండాలని,పాలక ప్రభుత్వాలు ప్రజలను విస్మరిస్తే తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తామని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్,గజాభీమకర్ బన్సీలాల్, జిల్లా నాయకులు పిట్ల మల్లేశం,కర్నాల చంద్రం,మిట్టపల్లి సుధాకర్, వేల్పుల ప్రసన్న కుమార్,భిక్షపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణపతి నిమజ్జనం



-పవిత్రమైన విగ్నేశ్వరుని లడ్డును దక్కించుకున్న బైండ్ల వంశీ

రాయపోల్, సెప్టెంబర్17 (ప్రజాజ్యోతి):

రాయపోల్ మండల కేంద్రంలో పురాతన రాత్రి గణపతి విగ్రహం వద్ద నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పిన వినాయక విగ్రహాన్ని ఘనంగా నిమజ్జనానికి తరలించారు. గణనాథులు నవరాత్రులు ప్రత్యేక పూజలు అందుకున్నాడు 9 రోజులపాటు నిత్య పూజలు అందుకున్న లంబోదరుడుని సోమవారం రాత్రి పురవీదులల్లో ఊరేగింపు నిర్వహించి అనంతరం లడ్డును వేలం వేశారు. ఈ వేలం పాటలో బైండ్ల వంశీ పాల్గొని లడ్డును సొంతం చేసుకున్నాడు.ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు అందుకున్న విగ్నేశ్వరుడి వద్ద ఉన్న లడ్డును గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహకులు వినాయక లడ్డు ను బైండ్ల వంశీ పాట పాడి లడ్డును దక్కించుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిమజ్జనం కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు బైండ్ల నవీన్ కుమార్, పంబాల వెంకటేష్, బైండ్ల సాయిబాబా ,సమర్ రాములు, బైండ్ల రవి ,బైండ్ల నవీన్, బైండ్ల వంశీ ,సమర్ విజ్ఞాన్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.



# మృతురాలి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం అందజేత

జగదేవ్ పూర్, సెప్టెంబర్17(ప్రజాజ్యోతి)

జగదేవ్ పూర్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో మంగళవారం మృతి చెందిన రాచకొండ వజ్రమ్మ అనే వృద్దురాలి కుటుంబ సభ్యులకు జగదేవ్ పూర్ మండల రజక సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చిట్యాల ఐలమ్మ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు రజక సంఘం నాయకులు మృతురలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5000ల ఆర్థిక సహాయం అందజేశారు. రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక బాధ్యతగా మండలంలోని బాధిత రజక కుటుంబాలను ఆదుకోవడంలో రజక సంఘం నాయకులు ఎప్పుడూ ముందంజలో ఉంటున్నారన్నారు. దీంతో జగదేవ్ పూర్ మండల రజక సంఘానికి రాష్ట్రస్థాయిలో ఉన్న రజక సంఘాల్లో ప్రత్యేకమైన గుర్తింపు లభించిందని తెలిపారు. కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు రాచకొండ సీతారాములు, రాచకొండ యాదగిరి రాచమల్ల నర్సింలు ఎడపల్లి వెంకటయ్య రాచకొండ ఆంజనేయులు కరుణాకర్ గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం కోశాధికారి మెతుకు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం లో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు సరికాదు

-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి )

త్యాగాల చరితను మననం చేసుకుంటూ కొత్త చరితకు దారులు వేసుకుందామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకట్రావుపేట లో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య తో కలిసి జెండా పండుగలో పాల్గొని మాట్లాడారు..సెప్టెంబర్ 17, 1948లో హైదరాబాద్ రాష్ట్రానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ.. ఆంధ్ర లో విలీనం అయినప్పటి నుండి తెలంగాణ వివక్షకు గురైందన్నారు. కేసీఆర్ అలుపెరుగని పోరాటంతో, అమర వీరుల త్యాగలతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అమరవీరులకు నివాళి అర్పించారు..66 ఏళ్ల స్వతంత్ర భారతంలో తెలంగాణ లో జరిగిన అభివృద్ధి అంతంత మాత్రమే నని, గుక్కెడు నీళ్ల కోసం, కరెంట్ కోసం, ఉపాధి కోసం అష్ట కష్టాలు పడ్డామన్నారు.. కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రం 9 ఏళ్లలోనే అభివృద్ధి, సంక్షేమం లో దేశంలో నే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు.ఇతర రాష్ట్రాల్లో అమలు చేసారన్నారు.కేసీఆర్ నాయకత్వంలో సమున్నత సమానత్వ సంస్కృతిని నయా భారత్ కు నాయకత్వాన్ని అందిద్దామన్నారు.ఈసందర్భంగామహనీయుడు డా.బీఆర్ అంబేద్కర్ అన్నారుకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, యూత్ అధ్యక్షులు ఎంగలి రాజు, నాయకులు డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటయ్య, సిరిసిల్ల రాజేష్, బందారు స్వామి గౌడ్, పాత్కుల బాలేశ్, డాబీ శ్రీనివాస్, బెజ్జనమైన కనకరాజు, బాలయ్య, అజాం, కల్లెపు నరేష్, జహంగీర్, పి ఆంజనేయులు, నరేష్, సర్పాగౌడ్ గుట్టలు,నాగరాజు, లక్ష్మణ్ ప్రశాంత్, యాదగిరి, సురేష్ కుమార్, మహిపాల్ రెడ్డి, రమేష్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘననివాళి

తొగుట సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి )



నిజాం నిరంకుశ,రాచరిక పాలన నుండి విముక్తి కోసం,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు అంబేద్కర్ సమతా యూత్ సభ్యులు ఘనంగా నివాళి అర్పించారు.దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మ,కొమురం భీమ్,షేక్ బందగి మొదలైన వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.దొరలు, భూస్వాములు, జమీందార్లు,రజాకార్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటాల నుండి నేటి తరం స్ఫూర్తి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సమతా యూత్ అధ్యక్షుడు భాను చందర్, నందు,వెంకటేశం,నారాయణ,రాజు,రవీందర్,అనిల్,రాము,ప్రవీణ్,షఫీ,శేఖర్,భాస్కర్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**-రాయపోల్ ఎస్ఐ రఘుపతి**

**రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి.**

గ్రామాలలో అనుమతులు లేకుండా మద్యంఅమ్ముతున్నారని రాయపోలు ఎస్సై రఘుపతి అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన లింగ గారి నరేష్ తన కిరణ షాపులో ఎటువంటి అనుమతులు లేకుండా మద్య అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం రోజున రాయపోల్ ఎస్సై రఘుపతి, సిబ్బందితో కలిసి కిరాణా దుకాణాన్ని తనిఖీ చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన 11,259/- రూపాయల విలువగల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అక్రమంగా మద్యం అమ్ముతున వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# వైభవంగా లంభోధరుని నిమజ్జనం

**-ఆటపాటలతో ఛత్రపతి యువసేన**

**-ఆకట్టుకున్న నూతన అలంకరణ**



**కొల్చారం (ప్రజాజ్యోతి )**

యువత నా మజాకా అనే రీతిలో ఛత్రపతి యువజన మండలి చేపట్టిన నిమజ్జన ఏర్పాట్లు ఈ ఏటా దద్దరిల్లాయి. రంగు రంగు లైట్లను అమర్చి గణపతిని ఊరేగింపు చూపరులను ఆకట్టుకుంది. మండల కేంద్రంలోని కొల్చారం లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చత్రపతి యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గణనాథుని పరమశివుని ముందర ఏర్పాటు చేసిన రంగురంగుల దీపాల డెకరేషన్తో మంగళవారం నాడు ప్రధాన వీధుల మీదుగా ఆటపాటలతో డోలు చొప్పులతో శోభా యాత్రకు తరలించారు. గణపతి బప్పామోరియా, జై బోలో గణేశ్ మహారాజ్‌కీ జై అంటూ నినాదాలతో గణపయ్యను గంగమ్మ ఒడికి సాగనంపారు. నిమజ్జన శోభాయాత్ర కనుల పండువగా సాగింది. బ్యాండు మేళాల మధ్య యువత, చిన్నారులు నృత్యాలు చేశారు. నవరాత్రులు పూజలందుకున్న లడ్డును వేలం లో 10 వేల కు వైష్ణవి చరణ్ సంగారెడ్డి దంపతులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జశ్వంత్, దీక్షిత్ గౌడ్ ,సాకేత్, విక్కీ, సాయి రెడ్డి, శ్రీధర్, సాయికుమార్, సంజయ్ గౌడ్, పెట్టారి సాయికుమార్, ప్రేమ్ కుమార్, ప్రసాద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సాంకేతిక పరిజ్ఞానం అందించిన ఘనత రాజీవ్ గాంధీ

**చిన్నకోడూర్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

గడిచిన 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కోల్లగొట్టారని మండిపడ్డారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ అధికారం లో వున్నప్పుడు అడ్డగోలుగా అప్పులు చేసి ప్రాజెక్టు ల పేరు తో అవినీతి అక్రమాలకు పాల్పడి ఫామ్ హౌస్ లు, దొరలు గడిలు నిర్మించుకొని. నిజం లాగా ప్రవర్తించారు .తప్ప తెలంగాణ కు ఒరేగబెట్టింది ఏమిలేదన్నారు. అంతే కాకుండా దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ యువత దేశ భావితవ్యన్ని నిర్ధాశించాలన్న లక్షంతో18ఏండ్లకేఓటుహక్కుకల్పించడంతోపాటు ,పంచాయితీలేపల్లెలకుపట్టుకొమ్మాలని విశ్వశించి వాటికీ నేరుగా నిధులు చేర్చాలన్నా సంకల్పం తో 73,74 వ రాజ్యాంగ సవరణ చేయడం, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం,సాంకేతిక విప్లవం తో దేశాన్ని 21 వ శతబ్దం లోకీ నడిపించడం వంటివీ రాజీవ్ గాంధీతీసుకువచ్చినసంస్కారణాలు సందర్భంగా గుర్తు చేశారు. అంతే కాకుండా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఘనత గాంధీ కుటుంబానికే దక్కుతుందన్నారు. అలాంటిది రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ఎదుట పెడితే తొలగిస్తామని అవినీతి బిఆర్ఎస్ నాయకులు దమ్ముంటే విగ్రహాన్ని టచ్ చేసి చూడాలని సవాల్ విసిరారు మరియు ప్రత్యేక రాష్టం ఏర్పడి దశబ్ద కాలం దాటుతున్న అధికారం లో వున్నా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంతేకాకుండా తెలంగా తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేకపోయరని ఆవేదన వ్యక్తం చేసారు అంతేకాకుండా బిఆర్ఎస్




పేరును బిఆర్ఎస్ గా మార్చు కున్నప్పుడే తెలంగాణ తో వున్నా పేగుబంధంతెగిపోయిందాన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు సంధబోయిన పర్శరం యాదవ్, సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి నాయకులు రాములు,లచ్చయ్య కొలను గణేష్, గుడిమల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి

**– విశ్వకర్మ భగవానుడి జెండా ఆవిష్కరించిన అధ్యక్షులు మిర్జాపురం లింగమూర్తి..**

**కోహెడ,సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**

విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరు సన్మా ర్గంలో నడవాలని సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి శ్రీ మద్విరాట్ పోతులూరి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మీర్జాపురం లింగమూర్తి చారి సూ చించారు. మంగళవారం రోజున తంగలపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం లో విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జెండా ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని ఆయన తెలిపారు. కమ్మరి, వడ్ల, స్వర్ణకార,శిల్ప,కంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేందుకు ఆయన చేసిన సేవల పట్ల విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో :- అధ్యక్షులు మీర్జాపురం లింగమూర్తి చారి, రేవోజు కుమారస్వామి చారి, నారోజు భాస్కర్ చారి, నారోజు కిషన్ చారి,మీర్జాపురం బాల లింగం



చారి, మీర్జాపురం సత్తయ్య చారి, మీర్జాపురం శ్రీనివాస్ చారి, మీర్జాపురం బాలయ్య చారి, మీర్జాపురం చంద్రమౌళి చారి, మీర్జాపురం సంపత్ చారి, మీర్జాపురం శ్రీకాంత్ చారి, మీర్జాపురం నరసింహచారి, మీర్జాపురం కిషన్ చారి, మీర్జాపురం బాల చారి, మీర్జాపురం అభిలాష్ చారి, మీర్జాపురం సంపత్ చారి, మీర్జాపురం రాకేష్ చారి, మీర్జాపురం సంతోష్ చారి, రాళ్ల బండి సతీష్ చారి, దేశరాజు శ్రవణ్ చారి, రేవోజు నరసింహ చారి, రేవోజు రాజ బ్రహ్మచారి, రేవోజు రామణచారి, రేవోజు చిన్న బాలయ్య చారి, పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అంగడి బజారు వద్ద భారత రాష్ట్ర సమితి నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణలోని అంబేద్కర్ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ రోజు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు చేర్యాల పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూపారాణీ, వైస్ చైర్మన్ రాజీవ్ రెడ్డి,మాజీ ఎంపీపీ లు కర్ణాకర్ , మేడిశెట్టి శ్రీధర్, మండల అధ్యక్షుడు అనంతల మల్లేశం, టౌన్ ప్రేసిడెంట్ ముస్త్యాల నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి,మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ పూర్మ వెంకటరెడ్డి,సీనియర్ నాయకుడు శివగారి అంజయ్య, కొంగరి గిరిధర్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు,



బిఆర్ స్ కౌన్సిలర్స్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు






**-సెప్టెంబర్ 17విమోచన దినోత్సవం ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం**

**హుస్నాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యక్తిగత పిఏ, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాలు ఎగురవేశారు.

హుస్నాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా టీపీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి ఆధ్వర్యంలో అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహాత్ములా పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారత దేశ మంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారని కానీ దేశం నడి బొడ్డున హైదరాబాద్ సంస్థాన ప్రజలకు అదృష్టం లేకుండా పోయిందని అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడి గా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అని ప్రకటించడంతో ఆ సమయంలో హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని భావించి నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకుని 1948 లో భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారని ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారన్నారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చి హైదరాబాదు రాష్ట్రం ఏర్పడిందని అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నమని తెలిపుతూ ఈ విమోచన దినోత్సవంను ప్రజా పాలనా దినోత్సవంగా రాష్ట్ర సియం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనియం అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారీ పద్మ, కౌన్సిలర్స్ కోమటి స్వర్ణలత, వల్లపు రాజు, చిత్తారి రవీందర్, కోమటి సత్యనారాయణ, ఎండీ హసన్, బూరుగు కృష్ణస్వామి, మార్క అనిల్ గౌడ్, గంపల శ్రీనివాస్, లావుడ్యా బీక్య నాయక్, సంగ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గౌడ కార్మికులకు సేఫ్టీ మోకులు పంపిణీ హర్షనీయం

**హుస్నాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

గౌడ కార్మికుల రక్షణకు కాటమయ్య రక్ష కవచం సేఫ్టీ మోకులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 3 వేలకు పైగా పంపిణీ చేయడం జరిగిందని త్వరలోనే 10 వేల సేఫ్టీ మోకులను కల్లు గీత కార్మికులకు అందించటానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవడం పట్ల హుస్నాబాద్ నియోజకవర్గం గౌడ సంఘం చైర్మన్ మార్క అనిల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని అందుకు సహకరించిన బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో గౌడ కల్లుగీత కార్మికులు వృత్తిలో గాయపడితే అన్ని ఆసుపత్రులలో తక్షణ వైద్య సహాయం అందించడానికి వైద్య బీమా సదుపాయం తోపాటు ఎక్స్గ్రేషియో ఆటంకంగా మారిన మెడికల్ బోర్డు సమస్యను పరిష్కరించి అందులో ఉన్న లోపాలను సవరించి ఐదు లక్షల రూపాయలు ఉన్న ఎక్స్గ్రేషియాను 10 లక్షల రూపాయలకు పెంచడం తోపాటు గాయాల తీవ్రతను బట్టి వారు తిరిగి వృత్తి చేసుకునే సమయం వరకు వారి కుటుంబ పోషణకు సంబంధించి ఆర్థిక సాయం అందించే విధంగా ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమానికి సంబంధించి ప్రత్యేక జీవోను ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గౌడ సంఘం కార్యదర్శులు గట్టు రాములు గౌడ్, జాగిరి రవీందర్ గౌడ్, కన్వీనర్లు హుస్నాబాద్ గీత పారిశ్రామిక సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్, ఓగులవేణి రవీందర్ గౌడ్, పోతారం మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరిబాబు గౌడ్, నాయకులు దామెర రమేష్ గౌడ్, ఆకుల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మల ఐక్యత చాటాలి



**పాపన్నపేట,సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**

వృత్తులు వేరైనా విశ్వకర్మల ఐక్యత చాటాలని ఆ సంఘం నాయకులు మిన్పూర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.పాపన్నపేటలో మంగళవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు.మండల విశ్వకర్మ సభ్యులు వివిధ పార్టీల నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు.అనంతరం పాతూరు లోని వెంకటేశ్వర ఆలయంలో హోమం,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.విశ్వకర్మ భగవానుడికి వేద పండితులు నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడారు.విశ్వకర్మలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనందిచాలని వారు కోరారు.కులాలు,వృత్తి వేరైనా ఐక్యమత్యం తో ఉండి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలని ఆకాంక్షించారు.అధికారులు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కొరకై పాపన్నపేట మండలంలోని 18 గ్రామపంచాయతిలకు లాగిన్ చేయాలని కోరారు.ఇందులో భాగంగా విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు వడ్ల కుబేరుడు,పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ చారీ,సభ్యులు వెంకటేశం,సాయిలు,రఘు,ప్రభు,శ్రీను,నర్సింలు భాగేష్,నాగరాజు,గ్రామ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్,భాజపా మండల అధ్యక్షుడు బికొండ రాములు,కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ వేలం తాత్కాలిక వాయిదా



**పాపన్నపేట,సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**

ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థానం దేవాదాయ శాఖ సీల్డ్ టెండర్లు,బహిరంగ వేలం పై సెప్టెంబర్ 2 వ తేదీ నాడు ఒక ప్రకటన జారీ చేసింది.కాగా అనివార్య కారణాల వల్ల బహిరంగ వేలం తాత్కాలిక వాయిదా పడినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు(1)చట్టబద్ధమైన వ్యాపారం చేయుటకు దేవస్థానానికి చెందిన తొమ్మిది షాపులు(2)ఆలయ ప్రాంగణం ముందు ఫోటోలు తీసుకొనుటకు హక్కు(3) భక్తులు సమర్పించిన తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కులు ఉన్నాయి.మిగతావి(1)మనీవ్యాల్యూ రసీదు పుస్తకములు,ప్రింటింగ్ సరఫరా,(2)కాటన్ సెల్లాలు,రవిక కనుములు సరఫరా కొరకు సీల్డ్ టెండర్లు యధావిధిగా ఈనెల 18 వ తేదీ నాడు జరుగుతాయని తెలిపారు.

# పట్టణ పరిశుభ్రతపై స్వచ్ఛత ప్రతిజ్ఞ

**-ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ**

**-మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్**

హుస్నాబాద్ సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి ):

హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ కార్యాలయంలో పురపాలక సంఘం చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న అధ్యక్షతన కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి పౌరుడు వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల శ్రమదానం చేయాలన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. వార్డులోని ప్రతి వీధికి స్వచ్ఛతపై ప్రచారాన్ని నిర్వహించాలని, హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు ఉంచాలని, పరిశుభ్రత కోసం పట్టణ ప్రజలందరూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగస్వాములై పట్టణాన్ని స్వచ్ఛ హుస్నాబాద్ గా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని అన్నారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో




జాతీయ జెండాను మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ అనిత, కౌన్సిలర్స్ నళిని దేవి, స్వర్ణలత, గోవిందు రవి, దొడ్డి శ్రీనివాస్, బోల్లి కల్పన, బొజ్జ హరీష్, వాల సుప్రజ, కో ఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, ఎండి ఆయుబ్, ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంత పద్మనాభ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న



**-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి

రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో అనంతపద్మనాభ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపద్మనాభ స్వామి ఆశీస్సులతో దుబ్బాక నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురవడంతో చెరువులు కుంటలు నిండుకున్నాయని ప్రజలందరూ పాడి పంటలతో ఆనందంగా ఉండాలని స్వామివారి కృప ఎల్లప్పుడూ ప్రజలపై



ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటీసిలు లింగాయపల్లి యాదగిరి, అర్జున్ రెడ్డి, అనంత పద్మనాభ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెంకటయ్య, రాజు గౌడ్, మాజీ సర్పంచ్లు కరుణాకర్, ప్రవీణ్, స్వామి, నాయకులు కాసుల రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, గల్వ దయాకర్ రెడ్డి, బుజ్జి కుమార్, మల్లేశం, జాల రాజయ్య, శ్రీనివాస్, జహంగీర్, రవి, రవీందర్, వడ్లకొండ బిక్షపతి, మాదాస్ నవీన్ గౌడ్, రేకుల లక్ష్మారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, శ్యామ్, బాల నర్సయ్య,స్వామి, నర్సింలు ,సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యజ్ఞమహోత్సవం

చేర్యాల ప్రజాజ్యోతి :

చేర్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ అధ్యక్షుడు పోలోజు ఆంజనేయులు విశ్వకర్మ భగవాన్ కి పూజ నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ విశ్వబ్రాహ్మణ జయంతిని పురస్కరించుకొని మహామ్మాయిదేవి ఆలయ ఆవరణలో యజ్ఞమహోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని ,మహామ్మాయి మాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మెర్గోజు నర్సింలు, కోశాధికారి కాసుల శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు మేర్గోజు నారాయణ, పోలోజు కుమారస్వామి, శ్రీహరి పోలోజు, మల్లేశం, తాటికొండ శ్రీనివాస్, మూటకోడూరు నాగరాజు,బండోజు లక్ష్మీనారాయణ, కాసుల భాస్కర్, సత్యనారాయణ ,పట్టణ విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.



# వైభవంగా వనదుర్గమ్మ పల్లకీసేవా



పాపన్నపేట,సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం అమ్మవారి పల్లకీ సేవా వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో పల్లకీని సుందరంగా అలంకరించి,ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అర్చకులు పార్థివ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాజగోపురం,ఈశ్వరాలయం ముందు నుండి ఈ పల్లకీ సేవ కన్నుల పండువగా సాగింది. దీవించమ్మా..వనదుర్గమ్మా తల్లి అని భక్తులు వేడుకున్నారు. ఈసందర్భంగా ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ,రవి వీర్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సి,సి,ఎల్, క్రికెట్ టోర్నమెంట్ ఆహ్వాన పత్రం



చేగుంట( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 17

మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో, సీ,సీ,ఎల్,క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కి ,ఆహ్వాన పత్రాన్ని ,అందజేసిన సిసిఎల్ టోర్నమెంట్ కమిటీ. చేగుంట పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానున్నది. అక్టోబర్ 18న భారీ గ్రాండ్ గా సిసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నది. ఈ కార్యక్రమంలో సిసిఎల్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ముఖిత్, వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ ఎత్తేశం,సిసిఎల్ టోర్నమెంట్, కమిటీ సభ్యులు ,పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

**-హైడ్రా హంగామా తో అమలు కాని ఆరు గ్యారంటీలు**

**-సమస్యలు పక్కదారి రోజుకో డ్రామా ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**-ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**

బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భిక్ష వలనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని సుదీర్ఘ పోరాటాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ వల్లనే నేడు ముఖ్యమంత్రి కుర్చీలో రేవంత్ రెడ్డి కూర్చున్నాడని ఆర్ గ్యారంటీలను పక్కదారి పట్టించడానికి హైడ్రా హంగామా సృష్టించారని గ్రామాలలో సమస్యలను గాలికి వదిలేసి రేవంత్ రెడ్డి రోజుకో డ్రామా ఆడుతున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు మంగళవారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూదుబ్బాక నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యలు తెరమీదకి రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం ప్రతిష్టించి తెలంగాణ తల్లిని విస్మరించారు. కెసిఆర్ 14 యేండ్ల పోరాట ఫలితంగానే రాష్ట్రం సాధించుకున్నాం. కెసిఆర్ వల్లనే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ వల్ల కాదన్నారు. గ్రామాలలో రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని బీఆర్ఎస్ పాలనలో మంజూరు చేసుకున్న పనులకు కూడా నిధులు కేటాయించకుండా, కాంట్రాక్టర్లు టెండర్లు వెయ్యలేని పరిస్థితిలో ఉన్నారని గ్రామ పంచాయతీలలో నిధులు లేక పారిశుద్ధ్యం ఎక్కడికక్కడ అస్తవ్యస్తంగా ఉందన్నారు. రాయపోల్ మండలంలో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి కష్టం లేకుండా విద్యుత్ అందించామని ట్రాన్స్ఫార్మర్లు, స్తంభాలు వేలాదిగా మంజూరు చేయడం జరిగింది. నేడు డీడీలు చెల్లించినగానీ ఒక్క ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయలేని పరిస్థితి కాంగ్రెస్ పాలనలో ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తి చేయకుండానే మాట తప్పుతున్నారు. సెప్టెంబర్ 17 హైదరాబాద్ విమోచన దినం సందర్భంగా ప్రజా పాలన దినోత్సవం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో గడ్డి జిల్లేడు చెట్లు మొలుస్తాయని రేవంత్ రెడ్డి అంటున్నారని బీఆర్ఎస్ కార్యాలయంలో కాదు గాంధీ భవనంలో జిల్లేడు మొలకలు కాంగ్రెస్ నాయకులే నాటుతున్నారని వాటితోనే మీకు ముప్పు ఉంటుందని తస్మాత్ జాగ్రత్త రేవంత్ రెడ్డి అని హెచ్చరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, రేవంత్ రెడ్డి మాటలకు డైలాగులకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు ఎవరు కూడా భయపడరని, ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్న వాళ్లమని మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు భయపడేదిలేదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ములుగు జడ్పిటిసి అర్జున్ రెడ్డి, అనంత పద్మనాభ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెంకటయ్య, రాజు గౌడ్, మాజీ సర్పంచ్లు కరుణాకర్, ప్రవీణ్, స్వామి, రాష్ట్ర యువజన నాయకులు కాసుల రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్, నాయకులు గల్వ దయాకర్ రెడ్డి, బుజ్జి ,కుమార్, మల్లేశం, జాల రాజయ్య, శ్రీనివాస్, జహంగీర్, రవి, రవీందర్, వడ్లకొండ బిక్షపతి, మాదాస్ నవీన్ గౌడ్, రేకుల లక్ష్మారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, శ్యామ్, బాల నర్సయ్య,స్వామి, నర్సింలు ,సురేష్ పెయింటర్ రవి, స్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రెపరెపలాడిన జాతీయ జెండా



**చేగుంట (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 17**

తెలంగాణ వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవంను నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలను జారీ చేసింది. ఈ సందర్భంగా చేగుంట మండల కేంద్రంలో మంగళవారం నాడు ప్రభుత్వకార్యాలయలో, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, తాసిల్దార్, కార్యాలయం, గ్రామపంచాయతీ వద్ద, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవంను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడం వలన ప్రభుత్వం ప్రకటించిన పలు పథకాలను అర్హులైన వారికి లబ్ది చేకూర్చడంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ లో ఘనంగా ప్రజాపాలన వేడుకలు



**ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17**

మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ నేటి నుండి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు ముఖ్యంగా యువతి యువకులు పాల్గొని తమవంతు గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు..గ్రామ ప్రజలతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.. తదనంతరం గ్రామ ప్రజలందరూ మొక్క నాటాలని సూచించారు..ఇట్టి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# మినీ అంగన్వాడీ టీచర్లకు పూర్తి వేతనాలు చెల్లించాలి

**-అంగన్వాడీ టీచర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

**AITUC అనుబంధం అంగన్వాడీ టీచర్స్ & మినీ అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ ఏఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి**



**నారాయణఖేడ్:**

అంగన్వాడీ టీచర్స్ మరియు మినీ అంగన్వాడీ టీచర్స్ ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలనిఏఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి అన్నారు. ఆదివారం పట్టణంలోని కార్యాలయంలో మాట్లాడుతూ 1975 సంవత్సరం లో బడుగు బలహీన వర్గాల పిల్లలు రక్త హీనతకు గురికావద్దన్న ఉద్దేశం తో అప్పుడున్న ప్రభుత్వం ప్రతి ప్రక్షాల ఒత్తిడి ICDS ను ఏర్పాటు చేసిందన్నారు అప్పడి నుండి అంగన్వాడీ టీచర్లు మినీ టీచర్లు బడుగు బలహీన వర్గాల పిల్లలకు సేవాలందిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు 1975 నుండి చాలి చాలని అతి తక్కువ వేతనం పొందుతూ కుటుంబ పోషణ భారంగా జీవితాలను వెళ్ళదిస్తున్నారని అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.లు 26,000/- ఎల్పర్లకు రూ.లు 21,000/- ఇవ్వాలని గతంలో అనేక సార్లు పోరాటాలు చేసి గత ప్రభుత్వం హయాంలో 24 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టడం తో గత ప్రభుత్వం సమ్మె లో భాగంగా అంగన్వాడీ ఉద్యోగుల తో యూనియన్ నాయకులతో జరిపి అంగన్వాడీ టీచర్లకు రూ.లు 18,000/- ఎల్పర్ల కు రూ.లు 15,000/-ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు ఈ నాటి ప్రభుత్వం కూడా అధికారంలోకి రావటంతో వేతనం పై విధముగా పెంచుతామని ఈ నాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీఇచ్చారు అదే విధంగా రిటైర్మెంట్ అవుతున్న అంగన్వాడీ టీచర్లకు రూ.లు 2.00,000/- మినీ టీచర్లకు రూ.లు 1.00,000/- ఇస్తామని ఇప్పుడేమో టీచర్లకు లక్ష ఎల్పర్లకు 50 వెయిలు ఇస్తామని G.O కాపీని ఇచ్చారు, దీని వలన గత 40 ఏళ్లుగా డిపార్ట్మెంట్ నమ్ముకొని పనిచేసిన కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు,కావున అట్టి G.O కాపీని వెంటనే రద్దు చేసి సమ్మె కాలములో ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నాయకులు ఉప్పల అశోక్, గణపతి, రాము, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



కొల్చారం ( ప్రజాజ్యోతి )

గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో అంసాని పల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ మృతి చెందింది విధితమే కాగా మంగళవారం నాడు ప్రభాకర్ కుటుంబ సభ్యులకు 1999.పదవ తరగతి బ్యాచ్ క్లాస్ మెంట్స్ 18500/- ఆర్థిక సాయం అందజేశారు. దంపతులకు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని మృతుని భార్య కు మనోదైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో దన్ రాజ్, సుగందర్, తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



అడ్డాకుల, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన సత్యమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఖాజా మైనుద్దీన్ మృతురాలు కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ చారీ, తిరుమలేష్, గొల్ల రాములు, ఖాజాబేగ్, క్యాసని శ్రీను, గొల్ల ఎల్లన్న, ఆజాద్, శివచారీ, చెన్నసాగర్ పాల్గొన్నారు.

## లట్టుపల్లిలో ప్రజా పాలన దినోత్సవం

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్:

బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి బి.ఆలోచన పతాకా విష్కరణ చేశారు.అనంతరం ఆమె ప్రభుత్వం సూచించిన విధంగా ఆరోగ్య సూచికలు 100% ప్రజలకు చేరుటకు,ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తూ సూచికల నిర్దేశాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హెూమియో వైద్యులు డాక్టర్ మేఘనా రెడ్డి,డాక్టర్ తేజస్విని,ఆరోగ్యసిబ్బందిటీ.యాదగిరి,అబ్దుల్‌సలీం,నగేష్,బాలమ ణి,శశికళ,బుజ్జమ్మ,మహిళ ఆరోగ్య కార్యకర్తలు,సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం







నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్17:

ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు.మంగళవారం నాడు జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైని కలెక్టర్ గారిమా నరుల తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ..5 సంవత్సరాల్లో రూ.10 లక్షల కోట్లతో రూ. కోటి పట్టణ గృహాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు.సంక్షేమ కార్యక్రమాల అమలులో భారతదేశం ముందంజలో ఉందని, పట్టణంలో నివసించే పేదలకు, మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచేందుకే ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లోడి. ఆర్. డి. ఎ. మొఘులాప్ప,పి.ఆర్. ఈ. ఈ. హీర్య నాయక్, మున్సిపల్ కమీషనర్లు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం





-అభివృద్ధి పథంలో జిల్లా మొదటి స్థానంలో ఉంది

-అధికారులు,ప్రజాప్రతినిధుల కృషి అభినందనీయం

-ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్:

అభివృద్ధి పథంలో నాగర్ కర్నూల్ జిల్లా అన్ని రంగాలలో మొదటి స్థానంలో ఉందని,అధికారులు,ప్రజాప్రతినిధుల సహకారం, కృషి అభినందనీయమని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత అధికారుల కార్యాలయ సముదాయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర ఈనాటిది కాదని క్రీస్తుపూర్వం నుంచే ఈ గడ్డమీద అభివృద్ధి చెందిన నాగరికత ఉందని వేల ఏండ్ల చరిత్రలో ఎంతోమంది పాలించారని భూస్వాముల దగ్గర బానిసరిగా బతకాల్సిన పరిస్థితి అలాంటి పరిస్థితులను ఎదురించి నిలవడానికి ఎన్నో పోరాటాలు చేయాల్సి వచ్చిందని అందులో ముఖ్యమైనది 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని,అప్పటి పోరాటంలో ఎందరో ప్రాణాలను కోల్పోవడం జరిగిందని ఒకవైపు రైతాంగ పోరాటం జరుగుతున్న సమయంలోనే 1947లో మన దేశానికి స్వాతంత్రం వచ్చింది 1947 నాటికి 563 ఉండేవని అందులో 560 సంస్థానాలు ఇండియన్ యూనియన్ లో కలిసిపోయాయని హైదరాబాద్ భారత్ లో,జనాగడ్ పాకిస్తాన్లో కలవడానికి ఇష్టపడ్డాయని కాశ్మీర్ మాత్రం పాకిస్తాన్లో కలవడానికి మగ్గు చూపిందని,అప్పటి హైదరాబాద్ సంస్థాన పాలకులు తన పాలనలో ఉన్న తెలంగాణలోని అప్పటి ఎనిమిది జిల్లాలునల్గొండ,వరంగల్,కరీంనగర్,ఆదిలాబాద్,మెదక్,మహబూబ్నగర్, నిజాంబాద్,మహారాష్ట్రలోనినాందేడ్,ఔరంగాబాద్,ఉస్మానాబాద్,పర్భని,బీ డ్, కర్ణాటకలోని,గుల్బర్గా,బీదర్,రాయచూరును కలిపి ఒక ప్రత్యేక దేశంగా గుర్తించాలని డిమాండ్ వచ్చింది కానీ సంస్థానంలోని ప్రజలకు మాత్రం భారత దేశంలో కలవాలని ఉండేదని,దీంతో ఇండియన్ గవర్నమెంట్ హైదరాబాద్ సంస్థానంపై పోరాటం చేసి హైదరాబాద్ సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17న భారత్లో విలీనం చేయడంతో తెలంగాణ గడ్డపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది అన్నారు.ఈ విధంగా సెప్టెంబర్ 17-1948 నా తెలంగాణ ప్రజలకు స్వాతంత్రం లభించినందున నేడు తెలంగాణ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకోవడానికి నిర్ణయించి కార్యక్రమాలను చేయడం జరుగుతుందన్నారు.

# గ్లోబల్ ఇన్ఫ్రా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కల్వకుర్తి, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి ) :

వినాయక ఉత్సవాలలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని హరిహర టౌన్షిప్ కాలనీలో హరిహర యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మంటపం వద్ద గ్లోబల్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాని గ్లోబల్ ఇన్ఫ్రా మేనేజ్మెంట్ రమేష్,జగదీష్, మహేష్,వంశీ లతో కలిసి హరిహర టౌన్షిప్ దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు కాలనీ అధ్యక్షులు యాదయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు కాలనీ అధ్యక్షులు యాదయ్యలు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. చిన్న వయసులో గ్లోబల్ ఇన్ఫ్రా రియల్ ఎస్టేట్ సంస్థను స్థాపించి స్వామివారి ఆశీస్సులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు పట్టణ ప్రజలు కూడా పాల్గొని విఘ్నేశ్వర ప్రసాదం స్వీకరించారని పేర్కొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. వినాయక ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వ హించడం ఆనందంగా ఉందన్నారు.



ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఇన్ఫ్రా సీఈఓ లు సల్వాద్ శేఖర్,పల్లెల పాండు, పర్వతాలు,శీను మార్కెటింగ్ సిబ్బంది, కాలనీవాసులు కర్ణాకర్ రెడ్డి, సైదులు,నారియా, ఇ ఎన్ శెట్టి, జైపాల్ రెడ్డి,ఆంజనేయులు, రాములు హరిహర యూత్ సభ్యులు,మహిళలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నేతలు





అచ్చంపేట సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి ):

తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు బుధవారం అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బిఆర్ఎస్ తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహంతో పాటు తెలంగాణలో ఎంతోమంది మేధావుల విగ్రహాలు పెట్టకుండా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సింగిల్ విండో చైర్మన్ మంద రాజిరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు అమీనొద్దీన్, పదర మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్, కౌన్సిలర్లు రమేష్ రావు, అంతటి శివ, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, కుంభం ప్రవీణ్ గౌడ్, ఖాజా, బొల్లె నాగరాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్

కులగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని బిసి రిజర్వేషన్లు పెంచకుండా బీసీలను విస్మరిస్తే తగిన బుద్ధి చెప్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులాల లెక్కలు తేల్చాలని బీసీ సమాజమంతా కోరుకుంటే ఇవేమీ పట్టనట్లు ప్రభుత్వాలు పాలకులు ఆలోచించడం లేదని బీసీ కులాల లెక్కలన్నా తీయాలి లేదా కుర్చీలన్న ఖాళీ చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే జనగణనలో కులగణన చేపట్టాలని బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచి మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించి, సామాజిక రిజర్వేషన్ల పరిమితి పెంచాలన్నారు. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా బీసీలను విస్మరించినందుకే 400 సీట్లతో సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వస్తామని చిలుక పలుకులు పలికిన బిజెపి 260 సీట్లతో సరి పెట్టుకోవాల్సి వచ్చిందని బీసీల కనీస డిమాండ్లు నెరవేర్చేదుకు బీసీలపై అడుగడుగునా వివక్షకు గురి చేసి అణచి వేత ధోరణి చూపించినందుకే సంపూర్ణ మెజార్టీతో ఉండాల్సిన బీజేపీ ప్రభుత్వం ఈరోజు సంకీర్ణంలోకి పడిపోయిందని అన్నారు. కులగనన ఏ



జెండాతో ఎన్నికలలోకి వెళ్లిన ఇండియా కూటమి సర్వేలకు విరుద్ధంగా బీసీలకు కులగణా చేస్తామని చెప్పినందుకే దేశవ్యాప్తంగా ఉన్న బీసీలు ఇండియా కూటమికి అండగా నిలిచారని అన్నారు.ఎన్నికల ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన కులగణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్:

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన కొల్లాపూర్ నియోజకవర్గం లోని పెంట్లవెల్లిలో మంగళవారం చోటుచేసుకుంది.నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు ఇచ్చిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన శంషుద్దీన్ ఈనెల 11న కుటుంబ సభ్యులతో మహారాష్ట్రకు వెళ్లారు తాళం పగలగొట్టి ఉండగా చుట్టుపక్కల వారు ఇంటి యజమానికి సమాచారం ఇచ్చారు. రూపాయలు 10 లక్షల విలువైన బంగారం వెండి వస్తువులు ఎత్తుకెళ్లారని యజమాని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

# నేడు రాజకీయ పార్టీలతో సమావేశం

–జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్:

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు, ఓటర్ల జాబితా తయారు చేసి ప్రచురించుటకు రాజకీయ పార్టీ ప్రతినిధులతో నేడు(బుధవారం)మధ్యాహ్నం 3:00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మంగళవారం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ హైదరాబాద్ వారు రెండవ సాధారణ ఎన్నికల కొరకు ఓటర్ల జాబితా తయారుచేసి ప్రచురించుటకై పైన సూచన ద్వారా షెడ్యూల్ విడుదల చేస్తూ జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# ప్రధానమంత్రి జన్మదినోత్సవ పక్షోత్సవాల కార్యక్రమాలు

**-అక్టోబర్ 2వ తేదీ వరకు సేవా కార్యక్రమాలు**

**-బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ**

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి ప్రతినిధి)



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు మంగళవారం నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు పక్షోత్సవాలు పేరిట అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండి కారి బాలాజీ పేర్కొన్నారు. అదేవిధంగా రక్తదాన శిబిరాలు, ఫోటో ఎగ్జిబిషన్ ,స్వచ్ఛత అభియాన్ పార్టీ సభ్యత నమోదు, వివిధ రకాల హెల్త్ క్యాంపులు మేధావులు సదస్సులు, విద్యార్థుల వ్యాసరచన పోటీలు మొదలగునవి నిర్వహించారు. లోక నాయకుడిగా పేరుగాంచిన మన ప్రధానమంత్రి జన్మదిన వేడుకలను గ్రామస్థాయి నుండి జిల్లా కేంద్రం వరకు అంతట అందరు నిర్వహించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరము జన్మదినోత్సవ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ అని ఆయన పేర్కొన్నారు. కాగా ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా పనిచేస్తున్న నేపథ్యంలో కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు మరింత ఉత్సాహంతో ఈ సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు ఆయన కోరారు.

# 80 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల






**-కృష్ణానది ఒడ్డున రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం**

**-మంత్రి జూపల్లి కృష్ణారావు**

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్ :

కొల్లపూర్ నియోజకవర్గం లోని జటప్రోల్ లో 80 కోట్ల రూపాయలతో సమీకృత గురుకుల పాఠశాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో కృష్ణ నది ఒడ్డున ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టనున్నట్లు పర్యాటక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.బుధవారం జటప్రోలు రైతు వేదికలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశానుసారం సుమారు 80 కోట్ల రూపాయలతో 4000 మంది విద్యార్థులు చదువుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆహ్లాదకరమైన వాతావరణ కృష్ణా నది పరివాహక ప్రాంతం చరిత్ర ప్రశస్త్యం ఉన్న గ్రామం జటప్రోలులో నిర్వహిస్తున్నట్టు మంత్రి తెలిపారు. పెంట్లపల్లి మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను 20 ఎకరాల్లో నిర్మిచనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఒకే ప్రాంతంలో వేరు వేరుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ,జనరల్ గురుకుల పాఠశాలలను ఒకే చోట నిర్మిస్తామని ఇందులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సౌకర్యాలతో పాటు విద్య అందిస్తామని,ఈ పాఠశాల వల్ల అన్ని వర్గాల విద్యార్థుల మధ్య అంతరాలు తొలగిపోయి స్నేహ భావం పెరుగుతుందని మంత్రి



అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ దావత్ సంతోష్ మాట్లాడుతూ ఇంటిగ్రేట్ పాఠశాలకు కావలసిన స్థల సేకరణతో పాటు అనుమతులను, సదుపాయాలను జిల్లా యంత్రాంగం తరపున కల్పించేందుకు కృషి చేస్తామని,జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపుకై జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజ్,అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

# నవాబుపేట్ మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**-జాతీయ జెండా ఆవిష్కరించిన తాసిల్దార్ జయరాం.**





నవాబు పేట్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నవబుపేట్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన సందర్భంగా జాతీయ జెండాను తాసిల్దార్ జయరాం ఆవిష్కరించడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనురాధ, మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అరుణ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు.మండల కేంద్రంలో మరియు పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కుక్కల జనన నియంత్రణకు చర్యలు తీసుకోవాలి





**- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):

జిల్లాలో కుక్కల జనన నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పశుసంవర్ధక శాఖ అధికారులతో కుక్కల జనన నియంత్రణపై చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో కుక్క కాటుతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని, కుక్కల బెడదతో ప్రజలు ఎంతగానో భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. కుక్కల ఉత్పత్తిని తగ్గించే దిశగా జిల్లాలో జంతు జన నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసి కుక్కలకు సంతానోత్పత్తి జరగకుండా ఆపరేషన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆపరేషన్లకు సంబంధించి టేబుల్స్, లైట్లు సమకూర్చుకోవడంతోపాటు ఆపరేషన్ థియేటర్లో ఏసి ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాల పెద్ద మొత్తంలో కుక్కలను పట్టుకొని జంతు జనన నియంత్రణ కేంద్రాలకు తరలించాలని ఆయన తెలిపారు. రెండు రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి సెప్టెంబర్ 20 తేదీ నుండి సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆపరేషన్లకు కావలసిన పరికరాలను, ఇంజక్షన్లు, మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. జూమ్ మీటింగ్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డివిహెచ్ఓ సదానందం, తాండూర్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు.

# ఎంతో మంది త్యాగాల ఫలితమే స్వరాష్ట్ర తెలంగాణ

**– శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**





ఎంతో మంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు. తెలంగాణ గీతాలాపన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... స్వేచ్ఛ, స్వాతంత్రం మన సొంతం కావడానికి ఎంతోమంది ఈ గడ్డమీద అసమాన త్యాగాలు చేశారన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర సంబరాలు జరుపుకుంటుంటే, హైదరాబాద్ ప్రజలు మాత్రం స్వేచ్ఛా స్వాతంత్రానికి పోరాడుతూనే ఉన్నారని ఆయన తెలిపారు. నిజాం నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చైతన్యవంతులై సాయుధ రైతాంగ పోరాటం చేసి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ హామీల అమలుకు గ్రామాల్లో , వార్డుల్లో సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల నుండి 2 లక్షల 84 వేల లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి వివిధ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 1 కోటి 79 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందారని, దీని వల్ల మహిళలకు 65 కోట్ల రూపాయల ఆదా అయ్యారని తెలిపారు. అదే విధంగా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ను అందించే దిశగా ఇప్పటికీ 1 లక్షా 20 లబ్ధిదారులను గుర్తించి 1 కోటి 73 లక్షల రూపాయల గ్యాస్ సబ్సిడీ అందించడం జరిగిందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా సున్నా బిల్లు వచ్చిన లబ్ధిదారులకు ఆగస్టు వరకు 1 లక్షా 26 వేల వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, విద్యుత్తు అందించిన డిస్కంలకు 12 కోట్ల 53 లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీల మేరకు 2 లక్షల రుణ మాఫీ మేరకు 1 లక్షా 9 వేల మంది రైతులకు 905 కోట్ల రూపాయల రుణ మాఫీ చేయడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా 3,200 మంది చికిత్సలు చేయడం జరిగిందని దీనికి ప్రభుత్వం 4 కోట్ల 60 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా 1062 పాఠశాలలకుగాను 924 పాఠశాలల్లో పనులు ప్రారంభించి 792 పాఠశాలల్లో అన్ని రకాల పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మిగతా పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయి. వీటికి 17 కోట్ల 23 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో 337 ఇళ్ళు దెబ్బతినగా ఒక్కో ఇంటికి 16,500 చొప్పున మొత్తం 55 లక్షల 60 వేల రూపాయలను తక్షణ సహాయం కింద అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం కావాలని ఆయన ఆకాంక్షించారు. కలెక్టరేట్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా సంఘం లక్ష్మి భాయ్ , కొత్తగడి సాంఘిక సంక్షేమ, సంగం లక్ష్మీబాయి, మైనార్టీ గురుకుల పాఠశాల, బండి వెనుకచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినిలకు సభాపతి చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా జిల్లాలోని 278 మహిళా స్త్రీనిధి కింద సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 26 కోట్ల 76 లక్షల రూపాయలను, ప్రధానమంత్రి స్వానిధి కింద బ్యాంకు లింకేజీ కింద 15 కోట్ల రూపాయల చెక్కులను సభాపతి అందజేశారు. తెలంగాణ ప్రజాపాల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, పరిగి , తాండూర్, చేవెళ్ల శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవ నిర్వహణకు భయమెందుకు


**యాలాల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**



విమోచన దినోత్సవం కు భయమెందుకు అని మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. మంగళవారం యాలాల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సెప్టెంబర్ 17న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం అంటూ పేరు మార్చి తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అపహాస్యం చేసిందన్నారు. ఎవరికి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జరపడం లేదో తెలుపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. విమోచన దినోత్సవానికి పేరు మార్చి తెలంగాణ చరితనే కనుమరుగు చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఎందుకు అధికారికంగా జరపడం లేదని ఆనాటి బారాస ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కాంగ్రెస్ నేడు ఎందుకు జరపడం లేదో బహిరంగంగా చెప్పాలన్నారు. తెలంగాణలో భాగ్యపు అధికారంలోకి వస్తే హైదరాబాద్ నడి ఒడ్డులో పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి మాజీ సర్పంచ్ రవీందర్ అశోక్ కుమార్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# చల్లగా చూడు గణపయ్య

**–ప్రత్యేక పూజలో పాల్గొన్న బీసీ కాలనీ పెద్దలు యువకులు**



**బషీరాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**

చల్లగా చూడు గణపయ్య అని ప్రత్యేక పూజలో పాల్గొన్న బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన ఘనపయ్య 11 రోజులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ముగింపు రోజు బీసీ కాలనీ పెద్దలు యువకులు మొక్కలు తీర్చుకున్నారు. విగ్నేశ్వరుని కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, నాగయ్య దస్తయ్య గౌడ్, జగదీష్,పోశప్ప, యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**–జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ ప్రభులు**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 17 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.తహసీల్దార్ ప్రభులు జాతీయ జెండాను తహసీల్దార్ కార్యాలయం ముందు ఆవిష్కరించారు.మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు.మరికల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సర్వమాంగళ జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు.చౌడాపూర్ రైతు వేదిక ముందు వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్ జాతీయ పథకం ఆవిష్కరణ చేశారు.చౌడాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రాజిరెడ్డి జాతీయ పథకం ఆవిష్కరణ చేశారు.విఠలాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శి గోపాల్ నాయక్,ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయురాలు స్వేత జాతీయ పతకం ఆవిష్కరణ చెయ్యడం జరిగింది.మండల కేంద్రంతో పాటు ఆయ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో,పాఠశాలలో,గ్రామపంచాయతీ కార్యాలయలలో జాతీయ జెండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు,గర్ధవారి లింగప్ప,చౌడాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,మాజీ సర్పంచ్ పాల నర్సింలు,మాజీ ఉపసర్పంచ్ శివకుమార్,అంగన్వాడీ టీచ్చర్లు,మహిళా సంఘాల నాయకురాలు,యూవజన సంఘాల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు వేలం పాటలో ఒక లక్ష 11 వేలకు దక్కించుకున్న అప్పయ్యపల్లివాసి

కోడంగల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్



కోడంగల్ మండలము అప్పయ్యపల్లి గ్రామంలో 11 రోజులపాటు నిర్విఘ్నంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంగళవారం నిమజ్జనోత్సవ కార్యక్రమం నిర్వహించారు వినాయక నిమర్జనోత్సవం లో భాగంగా లడ్డు వేలం పాటలో అప్పాయిపల్లి గ్రామానికి చెందిన కిరణ్ సింగ్ ప్రభావతి దంపతులు ఒక లక్ష 11 వేలకు వినాయక స్వామి లడ్డును దక్కించుకోవడంతో వినాయక కమిటీ సభ్యులు పూలమాల శాలువాతో లడ్డూను అందజేశారు.

## వెళ్లి రావయ్యా గణపయ్య మళ్లీ రావయ్య గణపయ్య

-గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

-హెూటి గణపయ్య లడ్డూ వేలం పాటలో 75 వేలకు దక్కించుకున్న మాజీ ఎంపీపీ



కోడంగల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్

మంగళవారం కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో గణనాథుల నిమజ్జన కార్యక్రమం అట్టహాసంగా సాగింది . బ్రాహ్మణోత్తములచే 11 రోజులు గణనాథులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో గణనాథులను ప్రత్యేక వాహనాలలో ప్రతిష్టించి రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగురంగుల పూలతో పురవీధుల గుండా వినాయక నిమర్జన శోభాయాత్ర నిర్వహించారు శోభయాత్రలో చెక్కభజనలు , చిన్నారులు దాండియా నృత్యం, దైవ సంకీర్తనలతో ఆధ్యాంతం వినాయక నిమజ్జన శోభాయాత్ర ముగ్ధ మనోహరంగా సాగింది వినాయక నిమజ్జనోత్సవములను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిమర్జనం శోభాయాత్రలో పాల్గొన్నారు . కొడంగల్ మున్సిపల్ కేంద్రంలోని లహెూటి కాలనీ వినాయక లడ్డు వేలం పాటలో మాజీ ఎంపీపీ ముద్దప్రదేశము క్ పాల్గొని 75 వేల రూపాయలకు దక్కించుకోవడంతో లహెూటి వినాయక కమిటీ సభ్యులు పూలమాల చాలువాతో సత్కరించి 11 రోజులు పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన గణనాథుని లడ్డూను అందజేశారు. అనంతరం నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమం నిర్వహించినందుకు గాను స్కూల్ ప్రిన్సిపల్ నరేష్ రాజ్ ముదిరాజ్ కు మెమెంటోను అందజేశారు. వినాయక నిమార్జనోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా వినాయక మండపాల కమిటీ సభ్యులు , పలు పార్టీల నాయకులు , పుర ప్రముఖులు , ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు. గణనాథుని నిమర్జనం ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , ఎస్సై శంకర్ తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## జబ్బుల పేరుతో డబ్బులు వసూలు ఎంత దొరికితే అంత దోచుడే






-ఎస్,కే డయోగ్నోస్టిక్ సెంటర్ ని పరిశీలిస్తున్న చౌడాపూర్ మండల ఎమ్మార్వో ప్రజలు

-తప్పుడు రిపోర్ట్స్ ఇస్తున్న ఎస్,కే డయోగ్నోస్టిక్ సెంటర్..

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 17 :



వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో అంత మా ఇష్టరాజ్యమే అంటున్న చౌడాపూర్ మండల కేంద్రంలోని ఎస్,కే డయోగ్నోస్టిక్ సెంటర్ యాజమాన్యం..అర్హత లేని వారితో రక్త,మూత్ర పరీక్షలు చేయిస్తు నిరుపేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డయోగ్నోస్టిక్ సెంటర్ యజమాని...అనారోగ్యంతో ఉండి ఇబ్బందులు పడుతున్న వారికి డాక్టర్లు రక్త,మూత్ర పరీక్షలు చెయ్యాలంటూ డయాగ్నోస్టిక్ సెంటర్లకు పంపిస్తే వారు తమ ఇష్టం వచ్చినట్టు రిపోర్ట్లను సృష్టిస్తున్నారు.టాయిపాయిడ్,మలేరియా,డెంగ్యూ,పసిరికలు ఇతర వ్యాధులు లేకపోయినప్పటికి ఎస్,కే డయోగ్నోస్టిక్ సెంటర్లో మాత్రం అన్ని వ్యాధులు ఉన్నట్టు సృష్టించి రిపోర్ట్స్ ఇస్తున్నారు.చౌడాపూర్ లో రక్త,మూత్ర పరీక్షలు చేసుకున్నవారు మహబూబ్నగర్ వెళ్లి పరీక్షలు చేయించుకోగ ఇక్కడ వచ్చిన వ్యాధులు అక్కడ రాకపోవడం దాంతో ప్రజలు మాకు ఏదో అయిందని భయందోళనకు గురవుతున్నారు.ఇట్టి విషయం తెలుసుకున్న పత్రిక విలేకరులు స్థానికి తహసీల్దార్,గ్రామపంచాయతీ కార్యదర్శితో కలిసి ఎస్,కే డయోగ్నోస్టిక్ సెంటర్ నీ సందర్శించి వివరాలు అడగగా అక్కడ పని చేస్తున్న యువకుడు ఇంటర్ సిఇసి చేశాను అన్నారు.డయోగ్నోస్టిక్ సెంటర్ పెట్టి సంవత్సరం దాటిపోయిన ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు లేవు ఇట్టి విషయం పైన అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అధికారులను కోరడం జరిగింది.

## కొడంగల్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

-అన్ని ప్రభుత్వ, ప్రైవేటు శాఖలలో జాతీయ జెండా ఎగురవేసిన అధికారులు

-తెలంగాణ జాతి సంస్కృతిక పునర్ వైభవం సాధిద్దాం ు మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి

కొడంగల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్ :



ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, Software కార్యాలయ లో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు . కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ బి విజయకుమార్, ఎంపీడీవో ఆఫీసులో ఎంపీడీవో ఉషశ్రీ కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో వెంకట్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు జెండా వందనం గావించి జాతీయగీతం ఆలపించారు . అనంతరం సెప్టెంబర్ 17 తెలంగాణ పరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు . కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి జెండా వందనం గావించి జాతీయ గీతం ఆలపించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరులను స్మరించుకొని ఘనంగా నివాళు లర్పించి మాట్లాడుతూ రాచరిక పాలన , రజాకర్ల దాష్టికం, జాకిర్దారులు, భూస్వాములు పెత్తందారుల పెత్తనం తో విలవిలలాడుతున్న ప్రజలను కాపాడటానికి ఎంతోమంది పోరాట యోధులు పోరాడిన ఫలితమే నేటి తెలంగాణ అని అమరవీరులకు జేజేలు తెలిపి తెలంగాణ జాతి, సామాజిక, సంస్కృతిక పునర్ వైభవం సాధిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, కార్యాలయ ల సిబ్బంది పలువురు రాజకీయ నాయకులు , పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.కొడంగల్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుక లు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు శాఖలలో జాతీయ జెండా ఎగురవేసిన అధికారులు తెలంగాణ జాతి సంస్కృతిక పునర్ వైభవం సాధిద్దాం ు మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి .

# భాజపా ఆధ్వర్యంలోఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**-విమోచన దినోత్సవం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాజపా జిల్లా కార్యదర్శి సూరారం రాకేష్**

**కొడంగల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్:**

ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం భారతీయ జనతా పార్టీ భాజాపాశ్రేణులు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కోడంగల్ మండలము చిట్లపల్లి గ్రామంలో కొడంగల్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కరాటే శ్రీనివాస్ అధ్యక్షతన సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి సూరారం రాకేష్ పాల్గొని మాట్లాడుతూ.... నిజాం కబంధ హస్తాల నుండి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన దినంగా పాటిస్తున్నామన్నారు. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారన్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయిందన్నారు. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాదన్నారు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడన్నారు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారన్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతుండేదని అన్నారు. ఒకవైపు నవాబుల పాలన, రజాకర్ల పాలన , జాగీర్దార్, దొరల వెట్టి చాకిరిలో గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుంటే, మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారన్నారు.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారన్నారు. నిజాం ప్రోద్బలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురేస్తానని విర్రవీగాడన్నారు.. ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆర్య సమాజ్ తో పాటు ఎంతోమంది రజాకర్లకు నవాబులకు ఎదురొడ్డి తమ తమ మార్గాల్లో పోరాటాన్ని



చేపట్టాయన్నారు. ఈ సంస్థలన్నింటినీ నిషేధించి ఎదురొడ్డున వాళ్ళందరిని హతమార్చాడు ఉస్మాన్ అలీఖాన్. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి భారత దేశ హెూం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నాడన్నారు. 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించిందన్నారు. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారన్నారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశాడన్నారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. తదనంతరం హైదరాబాదు రాష్ట్రం ఏర్పడిందన్నారు. అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి విమోచన దినోత్సవం జరుపుకునేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కొడంగల్ బిజెపి మండల నాయకుడు ఓం ప్రకాష్, అంజి, రాజు, మహేష్, పవన్, శీను, అరవిందు, పకీరప్ప , అనిల్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు సరైన న్యాయం చేయండి

**- ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి**

**-ఉద్యమకారుల ఐక్యవేదిక**

**పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో తెలంగాణ ఉద్యమకారులు సునంద బుగ్గన యాదవ్ నివాసంలో మంగళవారం ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్న మాదిగ, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, సునంద బుగ్గన యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలో దాదాపుగా 540 సంస్థానాలు (చిన్న చిన్న రాజ్యాల)ను సామంత రాజులు పరిపాలిస్తుండేవారని, దాంట్లో భాగంగానే హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం రాజులు పాలించేవారని అన్నారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15 న స్వతంత్రం వస్తే తెలంగాణ కు మాత్రం 1948 సెప్టెంబర్ 17న స్వతంత్రం వచ్చిందని అని అన్నారు. భారతదేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య చేపట్టి గోల్కొండ సంస్థానాన్ని చుట్టుముట్టి నిజాం రాజు సైన్యాన్ని ఓడించారు ఈ క్రమంలో ఇక్కడున్న పేద ప్రజలను చంపబడ్డారని అన్నారు. అనంతరం జరిగిన పరిణామాలలో హైదరాబాద్ భారత దేశంలో అంతర్భాగంగా ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం రాజకీయ లబ్ధి కొరకు కొన్ని పార్టీలు ప్రజలను అయోమయంలో నెట్టుతూ హైదరాబాద్



సంస్థానాన్ని విలీనం అని కొందరు! విమోచనం అని కొందరు ! విద్రోహం అని ఇప్పుడు ప్రజాపాలనా దినోత్సవం అని ఇష్టం వచ్చినట్లు ప్రజలను గందరగోళంకు గురిచేయడం, తోచిన పేర్లు పెట్టుకోవడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో కూడా అనేకమంది విద్యార్థులు, ఉద్యమకారుల ఆత్మబలిదానాలు, పోరాటాల ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత కూడా ఉద్యమకారులకు సరైన న్యాయం చేయడంలేదని అన్నారు. ప్రభుత్వాలు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నామని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

## ఘనంగా తెలంగాణ విమోచన వేడుకలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని పురానాపూల్ చౌరస్తాలో జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్, భాజపా గోల్కొండ జిల్లా ఎస్సీ మోర్చా నేత రాజేందర్, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు దివంగత కుందన్లాల్ జైస్వాల్ పరివార సభ్యులు రాజేందర్ ప్రసాద్ జైస్వాల్ తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.

## ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సౌజన్యంతో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు యజ్ఞ కమిటీ అధ్యక్షులు మల్లోజు నరేష్ చారి తెలిపారు. యజ్ఞ మహోత్సవం విజయవంతం కావడానికి అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలు అందించిన రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసాచారి, ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తొలి శాసనసభ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి,బీసీ సంఘాల నాయకులు కుందారం గణేష్ చారి,బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేందర్, టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,జూలూరి శంకర్, ఎల్బీనగర్ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారోజు జగ్జీవన్ చారి, యజ్ఞ కమిటీ ప్రధాన కార్యదర్శి నా రోజు కొండల చారి, యజ్ఞ కమిటీ కోశాధికారి చెన్నోజు సింహాద్రి చారి, యజ్ఞ కమిటీ ఉపాధ్యక్షులు చెన్నోజు వెంకటాచారి,పర్వతం వాణి, యజ్ఞ కమిటీ ప్రచార కార్యదర్శిలు పసునూరి నరసింహ చారి, దేవరకొండ షణ్ముఖ చారి రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గం,పలు డివిజన్ ల విశ్వబ్రాహ్మణ నాయకులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపయ్య లడ్డును వేలం పాటలో దక్కించుకున్న గార్డెన్స్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ చారి



రాజేంద్రనగర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)

రాజేంద్రనగర్ నియోజకవర్గ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని గార్డెన్స్ కలనీలో ని వినాయకుని శోభయాత్ర ను కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు.మణికొండ గార్డెన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో,గార్డెన్స్ కాలనీ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ చారి 201000(రెండు లక్షల ఒక వేయి) రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గార్డెన్స్ కాలనీ అధ్యక్షు ఎం శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఎలుక పై ఊరేగుతూ ఎల్ల లోకములు తిరిగే గణపయ్యకే మొదటి పూజలు అందుతాయన్నారు. విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చే ఆ గణనాథుడి లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో దక్కించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తులకు సకల శుభాలు ఆ గణనాథుడు కల్పిస్తాడని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారని,నేడు ఆ భాగ్యం తనకు దక్కిందంటూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గణనాథుడిని నిత్యం పూజించే ఆయన భక్తులందరికీ సకల శుభాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ గణపయ్యను కోరుకున్నానన్నారు.

## జాతీయ భావజాలంతో కార్మికుల పక్షానా నిలబడి పోరాటం చేసే బిఎంఎస్



ఉప్పల్ 17 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)

భారతీయత,జాతీయ భావజాలంతో కార్మికుల పక్షాన నిక్కచ్చిగా నిలబడి పోరాటం చేసే సంస్థ బీఎంఎస్ (భారతీయ మజ్దూర్ సంఘ్) బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు ప్రపంచీకరణ జరిగి వస్తువుల వినియోగం పెరిగిన తరువాత పెద్ద ఎత్తున ప్రారంభం అయిన పారిశ్రామికీకరణ తరువాత భారతదేశంలోకి పరాయి దేశాలకు వంత పాడే పార్టీల అనుబంధ సంఘాల దుర్నీతికి పూర్తి వ్యతిరేక దిశలో భారతీయత,జాతీయ భావజాలాన్ని అణువణువునా నింపుకొని ఇక్కడి కార్మికుల పక్షాన నిలిచి ఆయా సంస్థల యాజమాన్యాలకు కార్మికులకు మధ్య అనుసంధాన కర్తగా నిలిచే సంస్థ బిఎంఎస్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం చంగిచర్ల లోని బెవరేజస్ కార్పొరేషన్ గోడౌన్స్ కార్మికులు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ మరియు మీటింగ్ లో పాల్గొని,కేంద్ర ప్రభుత్వం కార్మికుల కొరకు భీమా సదుపాయాలు మరియు ఉద్యోగ కాలంలో సొమ్మును ఆయా పథకాల్లో పొదుపు చేసుకోవడం ద్వారా వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యాలు వంటి వాటిని తెచ్చిందని వాటిని విరివిగా వినియోగించుకోవాలని అదే విధంగా కార్మికులకు న్యాయమైన వేతనాలు అందించేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు రాధాక్రిష్ణ,బిజెపి నాయకులు బాలేష్,పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మన సంస్కృతి సాంప్రదాయాలను మన పిల్లలకు అందిద్దాం





యాలాల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి

మన సంస్కృతి సాంప్రదాయాలను మన పిల్లలకి అందించి వారిని సమాజంలో ఉన్నతంగా చూద్దామని ప్రముఖ ఆధ్యాత్మిక వక్త, పురోహితులు ఆచార్య గౌరయ్య స్వామి అన్నారు. మంగళవారం యాలాల్ మండల కేంద్రంలోని నగరేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన వైదిక ధార్మిక కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ భక్తిని అలవరచుకొని తమ దయ అందిన జీవితంలో బాధలు లేకుండా జీవించాలన్నారు. అందరికీ ఆదర్శ పూర్తి అయిన శ్రీరామచంద్రుని దివ్య చరిత రామాయణము ప్రతి ఒక్కరికి ఆరాధ్య గ్రంథం అన్నారు. విశ్వంలో చిరంజీవిలా వెల్లిపొందుతున్న హనుమంతుని కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ సందర్భంగా భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. అన్నదానం మహా దానం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి తమకు చేతనైనంత ఇతరులకు అన్న వితరణ చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు దేవాలయ కమిటీకి, మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తమరావు, మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ మహాలక్ష్మి పథకం





**-తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

తాండూర్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరుగ్యారెంటీ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా అందించే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందిన మహిళలకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తింపు పత్రాలను అందజేశారు. మంగళవారం రోజు తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు దశలవారీగా అమలు చేసేందుకు రాష్ట్ర సర్కారు సన్నతమైందన్నారు. ఇదివరకే ఉచిత కరెంటు, బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలులో ఉన్నాయన్నారు. రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధంగా ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మాజీ ఎంపీపీ శరణు బసప్ప,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్,మాజీ ఎంపీటీసీ రాజకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప ,నాయకులు బసప్ప,కృష్ణ, పలువురు డ్వాక్రా సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తి మృతి

పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):

ద్విచక్ర వాహనంపై వేళ్తూ ఆగి ఉన్న లారీని వెనక వైపు నుంచి ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం పరిగి మండలం చింతల చెరువు సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం సేడం తాలుకా కాణగడ్డ గ్రామానికి చెందిన చాకలి రాజు (38) గత కొన్ని సంవత్సరాలుగా మొయినాబాద్ లో కూలి పని చేస్తూ తన భార్య పిల్లలతో జీవనం సాగించే వాడు. మంగళవారం ఉదయం గుర్మీట్కాల్ లో బైక్ ఫైనాన్స్ కట్టి వస్తానని తన ద్విచక్ర వాహనం పై బయలుదేరాడు. మద్యాహ్నం గుర్మీట్కాల్ నుంచి తిరిగి మొయినాబాద్ వేళుతుండగా పరిగి సమీపంలోని




చింతల చెరువు దగ్గర ఆగి వున్న వారిని ఢీ కొనగా తన మోటార్ సైకిల్ తో సహ కిందకు పడడంతో తలకు తీవ్ర గాయాలు కాగా ముక్కు నుంచి రక్త స్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య సునిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమంలో కనపడని ప్రత్యేక అధికారులు

**కోడంగల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్**

గ్రామ పంచాయతీలలో సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో వారి స్థానంలో పంచాయతీలలో ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రత్యేక అధికారులకు రెండు మూడు గ్రామపంచాయతీలను కేటాయించిన వారు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడకపోగా ఆయా గ్రామ పంచాయతీల ప్రజలకు ప్రత్యేక అధికారి ఎవరని తెలియని పరిస్థితి నెలకొంది. సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ఎక్కడా కనిపించకపోవడం విశేషం నాలుగైదు గ్రామపంచాయతీలలో ఎంపీడీవో ఉషశ్రీ , తహసిల్దార్ బి విజయకుమార్, ఎంఈఓ రామ్ రెడ్డి లు జెండా వందనం గా వించారు. కనీసం తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు తమ విధులు నిర్వహించాల్సి ఉంటే బాగుండేదని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామ పంచాయతీలలో పలు సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న ప్రత్యేక అధికారులు పంచాయతీలోని సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక అధికారులు విఫలమయ్యారని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రత్యేక అధికారులు పంచాయతీలోని సమస్యలపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమని ప్రభుత్వ ఉత్తర్వులు బె ఖాతారు చేయడమేనని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు చర్చించుకుంటున్నారు తక్షణం పై అధికారులు స్పందించి ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను



పరిష్కరించాలని కోరుతున్నారు. పలు పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు తమ సొంత డబ్బులతో పంచాయతీలలో పనులు చేపించిన ఆయా పనుల ఎంపి రికార్డులు పై అధికారులకు సమర్పించిన ఇప్పటివరకు జరిగిన పనులకు డబ్బులు రాలేదని తమ సొంత డబ్బులు పంచాయతీలలోని పనులకు వెచ్చించామని తమ కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు . ఇంత జరుగుతున్న ప్రత్యేక అధికారులు మాత్రం ఇటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని తక్షణం పై అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# అంబరాన్నంటిన సామూహిక నిమజ్జన సంబరాలు

**-బొజ్జ గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికిన భక్తజనం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

సామూహిక వినాయక నిమజ్జనోత్సవాలు జియాగూడ, కుల్సుంపురా, పురానాపూల్, రహింపుర పరిసర ప్రాంతాలలో అంగరంగ వైభవంగా కొనసాగాయి. కుల్సుంపురా ఏసీపీ డివిజన్ పరిధిలో సుమారు వేయికి పైగా వినాయక విగ్రహాలు వినాయకసాగర్కు తరలివెళ్లాయి. జియాగూడ నుంచి వందలాది వినాయకులతో పాటు 25 నుంచి 30 ఫీట్ల ఎత్తైన మహా గణపతులు సుమారు 20కి పైగా వినాయకసాగర్ కు తరలివెళ్లడం విశేషం పురానాపూల్ చౌరస్తాలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు కుందన్ లాల్ జైస్వాల్, సంఘ సేవకులు రాజేందర్ ప్రసాద్ జైస్వాల్ పరివార సభ్యులు స్వాగత వేదిక ఏర్పాటుచేసి వినాయక సాగరు నిమజ్జనం కోసం తరలివెళ్లిన వినాయక విగ్రహాలకు ఘనంగా వీడ్కోలు పలికారు. జియాగూడలోని భగత్ సింగ్ చౌరస్తాలో జియాగూడ ధార్మిక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. ఇక్బాల్గాంజ్ చౌరస్తా వద్ద భారాస పార్టీ నేతలు, జియాగూడ రోడ్లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్వాగత వేదికలు ఏర్పాటు చేసి ఊరేగింపులకు స్వాగతం పలుకడంతో పాటు సందర్శకులకు ఫలహారాలు, తాగునీరు



సరఫరా చేశారు. పలు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో కూడా సందర్శకులకు అడుగడుగునా ప్రసాదాలు, భోజనాలు, తాగునీరు, జ్యూస్ పంపిణీ చేశారు. వినాయక ఊరేగింపులను చూసి తరించేందుకు భక్తులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో జియాగూడ, పురానాపూల్, జుమ్మెరాత్బజార్ ప్రధాన రహదారులు కిటకిటలాడాయి. కుల్సుంపురా పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలు బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారు.

# చేవెళ్ల లడ్డు 16 లక్షలు

**- లడ్డు కైవసం చేసుకున్న పిఎసిఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి**

**చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల గ్రామ రచ్చబండ వినాయకుని వేలం పాట హోరాహోరీగా సాగింది. చేవెళ్ల గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి 16లక్షల3 వేలకు వేలంపాటలో పాల్గొని లడ్డు సొంతం చేసుకున్నారు. వినాయక కమిటీ సభ్యులు దేవర సమత వెంకట్ రెడ్డి దంపతులను సన్మానించి వినాయకుని ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ ప్రజల విఘ్నాలను తొలగించి వినాయకుని చల్లని దీవెనలు ఉండాలన్నరు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ భూపాల్ శ్రీధర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు కమిటీ సభ్యులు



సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి, వార్డు సభ్యులు పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆఫీసులో విశ్వకర్మ జయంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టర్ కార్యాలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ శశాంక్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరిగిందని రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులు ఆదిమూలం వెంకటాచారి తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లోజు శ్రీనివాస్ చారి, కోశాధికారి చెన్నోజు యాదాచారి,దార్ల. భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య లడ్డును వేలం పాటలో దక్కించుకున్న విద్యాధరుడు

**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

సంతోషిమాత కాలనీకి చెందిన ప్రముఖ మైక్రో ఆర్టిస్ట్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డర్ డాక్టర్ ముంజంపల్లి వేదవతి, విద్యాధర చారి దంపతులు తమ కుమారులు అనుదీప్ చారి,త్రివిఖ్యాత్ చారి లు గణేష్ పెద్ద లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు.




కేశవపురి కాలనీ గణేష్ మండపంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నెలకొల్పిన గణపయ్య నిత్యం భక్తుల చేత విశేష పూజలు అందుకున్నారు.ఈ సందర్భంగా ముంజంపల్లి. విద్యాధరాచారి మాట్లాడుతూ ఎలుక పై ఊరేగుతూ ఎల్ల లోకములు తిరిగే గణపయ్యకే మొదటి పూజలు అందుతాయన్నారు. విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చే ఆ గణనాథుడి లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో దక్కించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తులకు సకల శు భాలు ఆ గణనాథుడు కల్పిస్తాడని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారని,నేడు ఆ భాగ్యం తనకు దక్కిందంటూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గణనాథుడిని నిత్యం పూజించే ఆయన భక్తులందరికీ సకల శుభాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ గణపయ్యను కోరుకున్నానన్నారు.